## ఢిల్లీ సిఎంకు స్వాగతం పలికిన ఆమ్ ఆద్మీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్



16లో...


# కరీంనగర్ వార్త



గురువారం 19, జనవరి 2023 | 16 పేజీలు





# మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల హర్షం

2లో..

**ఎట్టకేలకు బదిలీలు, పదోన్నతులకు నోచుకోనున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు**

**దశాబ్ద కాలంగా ఒకే చోట విధుల నిర్వహణ**

**రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్నతులు లేవు. నియామకమైనప్పటి నుండి ఒకేచోట పనిచేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని కొంత కాలంగా ఆందోళన చేపట్టారు. ఎట్టకేలకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులకు అంగీకరించడంతో మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్‌లో ప్రిన్సిపాల్స్, పిజిటిలు, టిజిటిలు దశాబ్ద కాలంగా ఒకేచోట పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించింది. నాటి నుండి నియామకమైన పాఠశాలల్లోనే పనిచేస్తూ బదిలీలకై ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు అభ్యర్థనలను పరిశీలించిన ప్రభుత్వం బదిలీలు చేస్తామని హామీ ఇవ్వడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి కాగానే మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేపడతామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇవ్వడంతో షెడ్యూలు

# వడ్డీ వ్యాపారి నరేష్ అరెస్ట్

### మూడు కిలోల 350 గ్రాముల బంగారం స్వాధీనం


### రిమాండ్‌కు తరలింపు

### జగిత్యాల డిఎస్పీ ఆర్.ప్రకాష్

2లో..




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అప్పులు చేసి పారిపోయిన రేగొండ నరేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల డిఎస్‌పి రత్నాపురం ప్రకాష్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన రేగొండ నరేష్ 2021లో వ్యాపారం చేస్తానని జగిత్యాల పట్టణంలోని పలువురి వద్ద సుమారు 5 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు.



# గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతి



2లో...

**మంథని - ప్రభాతవార్త**

మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు తన్నీరు సునిత బుధవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందింది. పాఠశాలల విధులు నిర్వహించి పాఠశాల ముగిసే సమయంలో ఒక్కసారిగా గుండెపోటుకు గురై పాఠశాలలోనే కుప్పకూలటంతో తొటి ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేసేసమయంలోనే ఆసుపత్రిలో మృతి చెందింది.

# కంటి వెలుగు క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



16లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో కంటి వెలుగు క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ కంటి వెలుగు క్యాంపులలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

# సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టిసారించాలి

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**చందుర్తి, ప్రభాతవార్త :** సాధారణ ప్రసవాలపై ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భిణీ స్త్రీల నమోదు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.



16లో...

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకటించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు బదిలీలతో పాటు పదోన్నతులకు కూడా అవకాశం ఉంది. సర్వీస్ రూల్స్ సంబంధిత ఉన్నత శాఖ అధికారులు రూపొందించిన నేపథ్యంలో, 10 సంవత్సరాల సర్వీస్ ఒకేచోట పూర్తి చేసినందున పదోన్నతులు కల్పించాలని వారు కోరుతున్నారు. దీంతో షెడ్యూలు ప్రకటనకై ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లలో 106 మంది రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు. మిగిలిన 88 పాఠశాలల్లో ఇంచార్జి ప్రిన్సిపాల్స్‌ను నియమించి కొనసాగిస్తున్నారు. 2522 పిజిటి పోస్టులు ఉండగా 1994 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 528 పోస్టులలో పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారు. 1164 టిజిటి పోస్టులకు గాను 732 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 392 పోస్టులలో పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 475 కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన 5238 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరు బదిలీలు కూడా చేపడతామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీరికి కూడా పదోన్నతులు కల్పించాలంటే సర్వీస్ రూల్స్ రూపొందంచాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని వేచి చూస్తున్నారు. కెజిబివిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొంత కాలంగా సర్వీస్ క్రమబద్ధీకరించాలని, బదిలీలు చేపట్టాలని అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న ఆందోళనలకు స్పందించిన ప్రభుత్వం బదిలీలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇకపోతే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇందులో సుమారు 35 వేల నుండి 40 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీ అయ్యే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. ఎస్‌జిటిలు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లు ప్రధానోపాధ్యాయులుగా పదోదన్నతులు పొందనున్నారు. వీరితో పాటు పిఇటిలు, పండిట్‌లకు కూడా పదోన్నతులు కల్పించనున్నారు. వీరి విషయ ంలో ఎలాంటి ఇబ్బందులు లేనందున బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగే అవకాశ ముంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు 2015లో పదోన్నతులు, 2018లో బదిలీలు చేపట్టారు. ఏడు సంవత్సరాల తరువాత పదోన్నతులు, నాలుగేళ్ల తరువాత తిరిగి బదిలీలు జరగనున్నాయి. 317 జీవో ప్రకారం బదిలీ అయిన వారికి జరగబోయే బదిలీలు, వర్తించవని ప్రభుత్వం ప్రకటించింది. వీంతో వారు కూడా తాము తీర ప్రాంతాల్లో పనిచేస్తున్నందున బదిలీలకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత వ్ం ఏమి చేయనుందో వారు వేచి చూస్తున్నానరు. ఏది ఏమైనప్పటికీ బదిలీల, పదోన్నతుల షెడ్యూలు ప్రకటించి ప్రక్రియను వెంటనే పూర్తి చేసినప్పటికీ ఈ విద్యా స ంవత్సరం పని దినం రోజున ఉపాధ్యాయులు రిలీవ్ కావాల్సి ఉంటుంది.

## అధికారులకు ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** జిల్లా వివిధ శాఖల అధికారులకు నూతనంగా ఏర్పాటుచేసుకున్న కార్యాలయాల నుండే కార్యకలాపాలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖకు కలెక్టరేట్ కార్యాలయంలో గదులు కేటాయించడం జరిగిందని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, ట్రైనీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారి నరేష్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

అంతేకాకుండా జగిత్యాల పట్టణంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ఆడవాళ్ల వద్ద సుమారు మూడు కిలోల 350 గ్రాముల బంగారాన్ని అధిక వడ్డీ కట్టిస్తానని వారి వద్ద తీసుకున్నాడు. అనంతరం 2021 అక్టోబర్ నెలలో కుటుంబ సభ్యులతో జగిత్యాల నుండి హైదరాబాద్‌కు పారిపోయాడు. బాధితుల ఫిర్యాదు మేరకు గతంలోనే నరేష్‌పై కేసు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఈనెల 16వ తేదినా జగిత్యాలలో







ఉన్న నరేష్ అమ్మ ఆరోగ్యం బాగా లేకపోతే చూడడానికి రావడంతో విషయం తెలుసుకున్న పట్టణ సిఐ కిషోర్ తన బృందంతో రేగొండ నరేష్‌ను పట్టుకున్నారు. అనంతరం సారంగాపూర్ పోలీస్ స్టేషన్లో విచారిస్తున్నామని అన్నాడు. సోమవారం రాత్రి పోలీసుల కన్నులు కప్పి పోలీస్ స్టేషన్ నుండి పారిపోయాడు. దీనిపై కేసు రిజిస్ట్రేషన్ చేయగా అతని కొరకు జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు నాలుగు పోలీస్ బృందాలుగా విడిపోయి ఈనెల 18న పట్టుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద బ్యాగులో మూడు కిలోల 350 గ్రాముల బంగారం స్వాదీనం చేసుకొని విచారించామని అనంతరం కోర్టుకు రిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ సిఐ కిషోర్ టౌన్ ఎస్సైలు సంజీవ్ అబ్దుల్ రహీం ట్రాఫిక్ ఎస్సై రాము సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాంపులలో అన్నివసతులు కల్పించాలి

### విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



**జనగామ టౌన్, జనవరి18 ప్రభాతవార్త :** కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే క్యాంపులలో అన్నివసతులు కల్పించాలని, వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి నేడు (గురువారం) జరగబోయే కంటి వెలుగుల కార్యక్రమం నిర్వహణపై జనగామ పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ, బాణాపురంలోని క్యాంపులను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటివెలుగులకు అత్యంత ప్రాముఖ్యతను కల్పిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నేటినుంచి పూర్తిస్థాయిలో వైద్యపరీక్షలు నిర్వహించి సంబంధిత వారికి కళ్లజోళ్లు అందించాలని తెలిపారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, క్యాంపులలో అన్నివసతులు కల్పించాలని వచినచన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్యాంపులు నిర్వహణకు ఇపనపటికే ఆహ్వానాలు పంపించామని, ప్రజల్లో పూర్తి అవగాహన ప్రచారం కల్పించామని, బ్యానర్లు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేశామన్నారు. క్యాంపుల విజయవంతానికి మండలస్థాయికి ఒక జిల్లా అధికారిని ప్రత్యేకంగా నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు. తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.మహేందర్, ఆర్‌డీవో మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ రజిత, కంటివెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.భాస్కర్, జనగామ తహసీల్దార్ రవీందర్, క్యాంపుల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతి

మొదటి పేజీ తరువాయి...

పాఠశాలల విధులు నిర్వహించి పాఠశాల ముగిసే సమయంలో ఒక్కసారిగా గుండెపోటుకు గురై పాఠశాలలోనే కుప్పకూలటంతో తోటి ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేసేసమయంలోనే ఆసుపత్రిలో మృతిచెందింది. కాగా విధినిర్వాహలో మరో ప్రాంతం నుండి వచ్చి మంథనిలో గుండెపోటుకు గురై మరణించటం పట్ల తోటి ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఆసుపత్రికికిక వెళ్లి ఉపాధ్యాయురాలికి నివాళులు అర్పించారు. ఈ సంఘటన పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.



## కంటివెలుగు పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ

తెలంగాణ రాష్ట్రం ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 19వ తేది నుండి ప్రారంభమయ్యే కార్యక్రమానికి సంబంధించి హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు దామెర, ఆత్మకూరు కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంరద్శించి రిజిస్ట్రేషన్ దృష్టి పరీక్ష కేంద్రము, డాక్టర్ పరిశీలన, ఆటో రిఫ్రాక్టివ్ మీటర్లతో పరీక్ష, కళ్లద్దాల పంపిణి తదితర విభాగాలను సందర్శించి డాక్టర్లు, సిబ్బందితో ప్రతి విభాగంలో ఏమి చేస్తారో అడిగి తెలుసుకున్నారు. అవగాహన కోసం ప్రదర్శించిన బ్యానర్లు, స్టాండులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రతి రోజు 300 మందిని పరీక్షించాలని వచ్చిన వారికి ఇబ్బంది కలగకుండా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు వాడే విధానాన్ని వివరించారు. రెండు చూపుల అద్దాలు అవసరమైన వారికి ఏడు నుంచి పది రోజులలో అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, స్పెషల్ అధికారి డిప్యూటి డైరెక్టర్ బీసీ సంక్షేమం శ్రీరామ్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎక్స్‌క్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి మాధవిలత, ప్రోగ్రాం అధికారి ప్రివోడింటిటి డా. లలిత తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల హాజరు నమోదు పకడ్బందిగా నిర్వహించాలి



**భూపాలపల్లి, జనవరి 18, ప్రభాతవార్త** జిల్లాలో వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల హాజరు వివరాలు పకడ్బందిగా నమోదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు, సాధించాల్సిన లక్ష్యాలు, ప్రజలకు అందించే సేవలు తదితర అంశాలపై బుధవారం జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పలు శాఖలలో పనిచేస్తున్న అధికారులు సకాలంలో విధులకు హాజరు కావటం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, నూతన సంవత్సరం నుండి ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ యాప్ ద్వారా హాజరును నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో మహేష్‌బాబు, ఈడి ఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

# హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలి

### జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మన్‌కుమార్

పెగడపల్లి - ప్రభాతవార్త

పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రారంభించే హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త విజయవంతం చేయాలని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మన్‌కుమార్ అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రారంభించే హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర ఈ నెల 26 నుండి 60 రోజుల పటు సాగే పాదయాత్రను విజయవంతం చేయాల న్నారు. పాద యాత్ర ద్వారా రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుం దన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వాల్ పోస్టర్లు, కర పత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న నిరంకుశ పాలనను ఎండగట్టాలని, యాత్రలో మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు గజ్జెల స్వామి, గోలి మహేందర్ రెడ్డి, తాటిపర్తి శోభరాణి, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్య దర్శులు గోగూరి సతీష్‌రెడ్డి, విజయ భాస్కర్, ఆకుల విష్ణు, సురకంటి సత్తిరెడ్డి, ఆరికట్ల సంజీవ్, సింగ సాని స్వామి, పటేల్ సత్య నారాయణ రెడ్డి, దేశెట్టి లక్ష్మీరాజం, పరుషోత్తం, అనిల్ గౌడ్, వద్దూరి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

**పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించి డిసీసీ అధ్యక్షులు**

మండల కేంద్రానికి చెందిన జనం సాక్షి పాత్రికేయుడు బొమ్మెర ఎలీయా గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం జగిత్యాల డిసీసీ అధ్యక్షులు వద్దూరి లక్ష్మన్‌కుమార్ మండల నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చోరీలకు పాల్పడిన
# ఇద్దరు దొంగల అరెస్ట్

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి -మండలంలోని బతికపల్లి గ్రామంతో పాటు, రామడుగు, మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామాలలో చోరీలకు పాల్పడిన వెల్గటూర్ మండలం కొండపూర్, ఎండపల్లి గ్రామాలకు చెందిన దాసరి రాజు (26), జాడి రాజేందర్ (24) అను ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్లు మల్యాల సిఐ రమణామూర్తి, పెగడపల్లి ఎస్ఐ కొక్కుల శ్వేత తెలిపారు. బుధవారం పెగడపల్లిలో విలేఖరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ 18న పెగడపల్లిలో నంది విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానితులుగా ఇద్దరు కనిపించటంతో విచారించగా చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ నెల 13న బతికపల్లి గ్రామంలో దూస రమేశ్ ఇంట్లో బీరువా తాలం పగుల గొట్టి ఒక తులం బంగారు చైన్, 30 తులాల వెండి ఆభరణాలను, ఈ నెల 12 న రామడుగు గ్రామ శివారులో పార్క్ చేసిన ఆటోలో రెండు మొబైల్ ఫోన్లు, 3న మేడిపల్లి మండలం వల్లంపెల్లి, నువ్వాపూర్ రోడ్ కాలువ సమీపంలో పార్క్ చేసిన మోటర్ సైకిల్‌ను చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. చోరీలకు పాల్పడిన వ్యక్తుల నుండి తులం బంగారు చైన్, 30 తులాల వెండి ఆభరణాలు, రెండు మొబైల్ ఫోన్లను, హోండ షైన్ మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన సిఐ రమణామూర్తి, ఎస్ఐ శ్వేత, సిబ్బంది ఎఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పీసీలు మహేశ్, ఎల్లయ్య, ఉదయ్‌కుమార్, సంపత్, వెంకటేష్, రమాదేవి, మనోహర్‌లను ఎస్పీ సింధు శర్మ, డిఎస్‌పి ప్రకాష్ అభినందించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గోపరపల్లి గ్రామానికి చెందిన కాశవేన కొమురయ్య (50) కొన్ని సంవత్సరాలుగా మతిస్థిమితం సరిగా లేక చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఉదయం తన పొలం దగ్గర పురుగుల మందు తాగిన విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడి భార్య కాషవేన స్వరూప పోత్కపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్ఐ ఏ. మహేందర్ యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

## ఖమ్మం బహిరంగ సభకు తరలిన
# గులాబీ దండు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భారత రాష్ట్ర సమితి తొలి బహిరంగ సభ కోసం పెద్దపల్లి గులాబీ దండు ఖమ్మంకు తరలివెళ్లారు. బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గానికి చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఖమ్మంకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం సభతో దేశ రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రపంచంలో ఎక్కడా అమలు చేయడం లేదని అన్నారు. దేశ ప్రజలందరూ బిఆర్ఎస్‌ను ఆదరిస్తే తెలంగాణ పథకాలు దేశమంతా అమలవుతాయని అన్నారు. తరలివెళ్లిన వారిలో సీనియర్ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, లైశెట్టి బిక్షపతి, ఫైడా రవి, ఉప్పు రాజ్‌కుమార్, కుంభం సంతోష్ తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి
# ఎన్టీఆర్ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నటసార్వభౌమ, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని గోదావరిఖనిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ టిడిపి-టిఎన్‌టియుసి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా టిఎన్‌టియుసి అడ్‌హాక్ కమిటీ సభ్యుడు పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఫైర్ స్టేషన్ సమీపంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో నాయకులు కోటగిరి పాపయ్య, నిమ్మకాయల ఏడుకొండలు, పెద్దపల్లి సత్యనారాయణ, కంది చంద్రయ్య, ఏలేశ్వరం చంద్రమౌళి, గుండబోయిన ఓదెలు, అంకిరెడ్డి, సంగం రాజు, గుడిపాటి రవీందర్ రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, ఎండి.వాజీద్, చంద్రమౌళి, అనుము రాజమల్లు, కనకం పోచమల్లు, నారమళ్ల భూమయ్య, కొండి శ్రీను, కళావతి, అశ్విని, స్వరాజ్యం, అనురాధ, రాజేశ్వరీ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎడ్ల బండి పోటీలు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని నందగిరి గ్రామములో వీరభద్ర స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో



మొదటి బహుమతి రఘువీర్ అర తులం బంగారం, రెండవ బహుమతి నెరెళ్ళ శేఖర్ గౌడ్ 15 తులాల వెండి, మూడవ బహుమతి పత్తిపాక మనోజ్ 10 తులాల వెండిని అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజుల రాకేష్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నందగిరి సింగల్‌విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్‌రెడ్డి, ఎడ్ల బండ్ల పోటీ కార్య నిర్వహణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన పల్లెపు రాజన్న (65) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా,రైస్ మిల్లు వద్ద,కందెనకుంట గ్రామానికి చెందిన సిరిపెల్లి రమణ (19) తన ద్విచక్ర వాహనాన్ని వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ రాజన్న వాహనానికి వెనక నుండి ఢీ కొట్టడం వలన,రాజన్న తలకి గాయాలు అయ్యాయి.రాజన్న చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం మృతి చెందినాడని,మృతుని కొడుకు రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై రవీంధర్ కేసు నమోదు చేయనైనది.

## ఘనంగా ఎన్టీఆర్ 27వ వర్ధంతి

జగిత్యాల,ప్రభాతవార్త :



మహామనిషి వర్ధంతి సందర్భంగా ఆయనకు జగిత్యాల జిల్లా తెలుగు దేశం పార్టీ బుధవారం ఘననివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఒక యుగ పురుషుడు తెలుగు ప్రజల ఆరాధ్యుడు అన్న సినీ జగత్తులో ఒక వెలుగు వెలుగుతున్న రోజులలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు ప్రజలు తినడానికి తిండి లేక కట్టుకోవడానికి బట్టలేక కనీసం ఉండటానికి నీడలేని పరిస్థితిల్లో అన్నగారి హృదయం చలించి నా తెలుగు ప్రజలను ఆదుకోవాలని అనుకొని,ఎలా అధికారం వుంటనే ఆదుకోగలమని ఆలోచించి 1982లో టిడిపి పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం చేపట్టి మొట్టమొదటిగా తిండి రూ.2కే కిలో బియ్యం అమలు చేసి పక్కా గృహనిర్మాణం అమలు జనతా వస్త్రాలు సగం ధరకు వెంటనే అమలు.పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు,33 శాతం రాజకీయ,విద్య హక్కు,మండలాల ఏర్పాటు,మొట్టమొదటి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు, తెలుగు ప్రజల కోసం నిరంతరం పాటుపడిన మహామనిషి అన్నారు. జిల్లా అధ్యక్షుడు మహంకాలి రాజన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వ హించగా నాయకులు ఎల్ శేఖర్,కొండ శ్రీధర్,భార్గవ్,బత్తుల కొండయ్య రామ్,అక్కినెపెల్లి కాశీనాథం,సోమ నారాయణరెడ్డి,నక్క లక్ష్మణ్,వుప్పుల రవి,కందుకూరు తిరుపతి,ఎస్ విజయకుమార్,కోయా బాలకృష్ణ, రవి,ఆర్ సత్యం,అరిగెల గంగారెడ్డి,కుంబాల అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు కార్పోరేట్ విద్య అందించడమే లక్ష్యం

### - సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంతోపాటు పరిసర గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యను అందించడమే తమ సిద్దార్థ విద్యాసంస్థల లక్ష్యమని సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులతో పాటు సమయాన్ని వృదా చేసుకుంటున్నారని ఈ నేప థ్యంలో నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో చొప్పదండి పట్టణంలో సిదార్థ పాఠశాలను 2023-24విద్యా సంవత్సరానికి ప్రారంభి స్తున్నామని తెలిపారు. ఈనెల 26 న వసంత పంచమి ఉననందున ఈ సందర్భంగా ఈనెల 26 నుండి 28 వరకు అడ్మిషన్ ఫీజు లేకుండా ప్రవేశం కల్పి స్తున్నట్లు తెలిఆరు. చొప్పదండి పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యా ర్థులు ఈ



అవకాశాన్ని సద్విని యోగం చేసుకో వాలని కోరారు. గత 30 సంవత్స రాలుగా సిద్దార్థ విద్యాసంస్థలు ఎందరో విద్యా ర్థులను ఉన్న తులుగా తీర్చి దిద్దాయని పేర్కొ న్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు దేశ విదేశాలలో ఉన్నత స్థానాలలో తమ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి

చొప్పదండి ప్రభాతవార్త:




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంద్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత మహానేత నందమూరి తారకరామరావు 27వ వర్దంతి సందర్బంగా చొప్పదండి మండల కేంద్రంలోని నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నందమూరి తారక రామరావు 1982 లో పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి ఎన్నో బృహత్ కార్యక్రమాలను చేసి పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు పరిచి 2 రూపాయలకు కిలో బియ్యం పథకం జనతా వస్త్రాల పంపిణి బలహీన వర్గాలకు పక్క ఇండ్లు చెపట్టాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు మంగలరపు శ్రీనివాస్ రెడ్డి, ఒరుగల తిరుపతి, రామడుగు మండల పార్టీ అద్యక్షులు సుధాకర్, వెంకన్న, సతీష్, లక్ష్మి,నర్స య్య, పులి శేఖర్, తదితరులు పాల్గోన్నారు.

## ఎంపిటిసికి పుత్ర వియోగం

### -- అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కోర్కల్ ఎంపిటిసి సంగ స్వరూప సమ్మయ్యలకు బుధవారం పుత్ర వియోగం జరిగింది. ఎంపిటిసి కుమారుడు అజయ్ మృతి సమాచారం అందుకున్న ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డితో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు పరామర్శించి, పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అజయ్ మృతి గ్రామస్థులను ఎంతగానో కలిచివేసింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### బొద్దుల సూచన మేరకు 3వేలు అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన ఆరెపల్లి కళ్యాణి కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబస్థితి బాగ లేకపోవడంతో జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ దృష్టికి తీసుకురాగా మానవత్వ దృక్పథంతో స్పందించిన బొద్దుల కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దండె వెంకన్నపటేల్, చాతల్ల కాంతయ్య ఆధ్వర్యంలో కాట్నపల్లిలోని వారి నివాసానికి వెళ్లి 3వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు బొద్దులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు బొద్దుల సాయినాథ్, బింగి రాజ్‌కుమార్, కొటూ భాస్కర్, దాసరి సంపత్, అరికెళ్ల లచ్చయ్య పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపపల్లి గ్రామంలోని వరి పంట పొలాలను బుధవారం జమ్మికుంట కెవికె శాస్త్రవేత్తలు వెంకటేశ్వర రావు, మహేష్, వ్యవసాయ అధికారి గణేష్‌లు పరిశీలించగా కాండం తొలుచు పురుగు, ఆకు ముడుత పురుగు, వేరుకుల్లు లాంటి వాటితో పాటు జింక్ లోపాన్ని గుర్తించారు. వారి వెంట పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు రైతులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి జడ్పి చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కూరాకుల వీరమ్మ సంవత్సరీకం సందర్భంగా ఆమె కుటుంబాన్ని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన ఐలమ్మ ఇటీవల మరణించగా, ఆమె కుటుంబ సభ్యులను కూడా జడ్పి చైర్మన్ పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి, బిఆర్‌ఎస్ నాయకులు మాదాసు రమేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

## కార్మికులకు 15 రోజులపాటు ఉచిత శిక్షణ

చొప్పదండి ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ ఆద్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 15 రోజుల పాటు ఉచిత శిక్షణను అందిస్తున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీ ప్లంబర్ ఎలక్ట్రిషన్ వెల్డింగ్ పెయింటర్ తదితర కార్మికులకు ఈ ఉచిత శిక్షణను ఈ నెల 25 నుండి అందిస్తామని తెలిపారు. 18 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాల లోపు వయసు గల కార్మికులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు. శిక్షణలో భాగంగా కార్మికులకు రోజుకు 300 ఉపకార వేతనాన్ని ఉచిత బోజనాన్ని అందించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ నుండి న్యాక్ సర్టిఫికెట్ అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ట్రైనర్ రాజశేఖర్ 9701665683 నెంబరును సంప్రదించాలని కోరారు.

## కోర్టు ఆదేశాలను అమలు చేయడం లేదని బాధితుని ఆవేదన

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని దొంగ పత్రాలతో కబ్జా చేయాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లికి చెందిన మొహమ్మద్ అజహరుద్దీన్ సంబంధిత అధికారులను కోరాడు. బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి శివారులోని సర్వే నెంబర్ 898లో 2 ఎకరాల 2గుంటల భూమి ఉందని, 1996లో దొంగ పత్రాలను సృష్టించి, జయప్రద అనే మహిళ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తోందని వాపోయాడు. ఇదే విషయమై న్యాయస్థానం నుంచి ఇంజెంక్షన్ ఆర్డర్ తెచ్చినప్పటికీ పోలీసు అధికారులు తనపై కేసులు నమోదు చేస్తామని బెదిరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసుల బెదిరింపుల కారణంగా అనారోగ్యానికి గురయ్యానని, అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరాడు. ఈ సమావేశంలో మొహమ్మద్, మజరుద్దీన్ తదితరులున్నారు.

## పద్మశాలి సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని మార్కండేయ మందిరంలో పద్మశాలి పట్టణ సేవా సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజరాం, కేసుల సురేందర్, భీమనాతి సత్యనారాయణ, ద్యావనపల్లి గణేష్, చిన్నయ్య, గంగాధర్, దువ్వ నర్సయ్య, శివశెట్టి, గుంటుక అంజయ్య, జోగు జగదీశ్వర్, సంకు ఆనంద్, హనుమండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్‌ఎస్ యువనాయకుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణానికి చెందిన బోగ భూషణ్ కుమారులు బోగ సచిన్, బోగ శ్రీనివాస్‌లు ఇద్దరు ఒకరోజు తేడాతో గుండె పోటుతో మృతి చెందగా బాధిత మృతుల కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో ఎమ్మెల్యే తనయుడు, బిఆర్‌ఎస్(టిఆర్‌ఎస్) రాష్ట్ర యువనాయకుడు కల్వకుంట్ల సంజయ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# జగిత్యాల వార్త

# జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి

**బాధితులకు న్యాయం చేయాలి**
**డిఏలతో పాటు పిఆర్సీ**
**బకాయిలను మంజూరు చేయాలి**
**డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఉపాధ్యాయుల బదిలీల్లో జివో 317 బాధితులకు న్యాయం చేయాలని డెమోక్రెటిక్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నరేంధర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం రాంరెడ్డి,నరేంధర్‌లు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ నిలిపి ఉంచిన 13 జిల్లాల స్పౌజ్ కేసులను పరిష్కరించాలన్నారు. బదిలీల్లో జీవో 317 వారికి పాత స్టేషన్ సర్వీస్ పరిగణనలోకి తీసుకొని బదిలీలు చేపట్టాలని కోరారు.జివో 317 వల్ల జిల్లా అలాట్మెంట్ విషయంలో అందరికీ ఒకేసారి జిల్లాలు అలాట్ కాబడ్డాయని,జిల్లా మారినంత మాత్రాన వారికి అన్యాయం జరగకూడదన్నారు. అందరికీ ఒకే విధంగా ఉండాలంటే పాత స్టేషన్ సర్వీసులు పరిగణలోకి తీసుకొని బదిలీలు చేపట్టాలని రాంరెడ్డి, నరేంధర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పండిట్,పీఈటీల అబ్గ్రేడేషన్ చేపట్టా లన్నారు.సిపిఎస్‌ను వెంటనే రద్దు పరచి,ఓపిఎస్‌ను ప్రవేశపెట్టాలన్నారు.ఉద్యోగులకు రావాల్సిన 3డిఏలతో పాటు పిఆర్సీ బకాయిలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పిఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని డిటీఎఫ్ నేతలు ఎన్నం రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి నరేంధర్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రామడుగులో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తాతరకరామరావు వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ జనగం అంజయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1982 లో తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆవిర్బవించి తొమ్మిది నెలల కాలంలోనే చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. నిరుపేదలు రెండు పూటలా కడుపునిండా బోజనం చేయాలనే ఉద్దేశంతో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్నితెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు అమిరిశెట్టి సుధాకర్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పురెల్లా గోపాల్, గంటె మునిందర్, మనోజ్, వెంకటేష్, శ్రీకాంత్, కిషన్, కాంతయ్య, తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం ఉగ్గు పూజార్ల మంత్ర చరణల మధ్య శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల నాగవెల్లి పట్నాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పండుగను పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. లాలపల్లి గ్రామ ప్రజలతోపాటు చుట్టూ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై నాగవెల్లి పట్నాన్ని తిలకించారు. ప్రజలు పాడిపంటలతో ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని శ్రీ మల్లి కార్జున స్వామి కేతమ్మ ప్రత్యేక పూజలు చేసి మొక్కులను



చెల్లించుకున్నారు.సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్‌రెడ్డి శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,టిఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి,బిజెపి నాయకుడు సురేష్‌రెడ్డి,ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజ,నాగవెల్లి పట్టణాలకు హాజరై మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, వెంకటరెడ్డి, పెద్దకుమార్, రాజేశ్వర్‌రెడ్డి,బద్దం తిరుపతిరెడ్డి,కిషన్‌రెడ్డిలతో పాటు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూత్ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేసిన బొద్దుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మండలంలోని రేగడిమద్దికుంట గ్రామానికి చెందిన యూత్ క్లబ్ సభ్యులకు జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ను యూత్ క్లబ్ సభ్యులు కోరగా వెంటనే స్పందించిన బొద్దుల లక్ష్మణ్ సూచన మేరకు క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శి దండే వెంకన్నపటేల్, చాతల్ల కాంతయ్య, యూత్ జిల్లా అధ్యక్షుడు బొద్దుల సాయినాథ్, యూత్ క్లబ్ సభ్యులు వసీం, మల్లికార్జున్, రోహిత్, అసిఫ్, సోయబ్, అరవింద్, అనిల్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు కాల్వశ్రీరాంపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ నూనేటి సంపత్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షు డు గొడుగు రాజకొమురయ్య,సింగిల్విండో చైర్మన్ చదువు రామ చంద్రారెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి,టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు డొంకెన మొగిలి, సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు సుంకం మల్లారెడ్డి,బండ రవీందర్‌రెడ్డి, పుప్పాల నాగార్జున రావు,మంద వెంకన్న,ఆడేపు రాజు,గోనే శ్యామ్,బుర్ర సదానందం, దాసరి రమేష్,కొనుకటి మల్లారెడ్డి,కదురు సతీష్,జిన్నా రామచంద్రారెడ్డి, మేడుదుల రాజకుమార్,నూనేటి కుమార్, కూకట్ల నవీన్,గొడుగు మల్లయ్య, వెన్నెల సదానందం, తదితరులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

## నేడు వీర్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రేమేడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా నేడు ఉదయం 9గంటలకు వీర్లపల్లి గ్రామంలో సింరగేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వీర్లపల్లి గ్రామానికి సంబంధించి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సింగరేణి వైద్యులు అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా గాయత్రి జప యజ్ఞం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ స్థానిక ఎల్‌జి గార్డెన్ కళ్యాణ మండపంలో,పుష్య మాస, బహుళ ఏకాదశి పురస్కరించుకొని,సత్సంగం గాయత్రి జపయజ్ఞం, సత్యనారాయణ పూజ,తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు భక్తులకు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం కన్నె స్వామి,శివ,రాహుల్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది.ఈనాటి కార్యక్రమంలో కొక్కుల రమేష్,తవుటు రాంచంద్రం,కళ్యాణ్,రవిచంద్ర,విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా ఆవుల సత్యం యాదవ్ నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :




అఖిల భారత యాదవ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన ఆవుల సత్యం యాదవ్‌ను నియమిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ తెలిపారు.జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో బుధవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి,ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా ఆవుల సత్యంను నియమించి,నియామక పత్రాన్ని అందించారు.ఆవుల సత్యం మాట్లాడుతూ నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి,నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

భీమ్ ఆర్మీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో వేముల రోహిత్ వర్ధంతి సభకు వచ్చిన భీమ్ ఆర్మీ చీఫ్, అద్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌కు ఘనంగా స్వాగతం పలికి వారి చేతుల మీదుగా తెలంగాణ భీమ్ ఆర్మీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్, భీమ్ ఆర్మీ స్టేట్ చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్, స్వేరో, భీమ్ ఆర్మీ యూత్ అధ్యక్షులు పాతరపల్లి శేఖర్, కనకం లక్ష్మణ్, భీమ్ ఆర్మీ రాష్ట్ర నాయకులున్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రామగిరి, జనవరి18, ప్రభాతవార్త




మండలంలోని రత్నాపూర్ గ్రామంకు చెందిన ఇద్దరు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ పల్లెప్రతిమ బుధవారం లబ్దిదారులకు అందించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్ (రాంనగర్) గ్రామంకు చెందిన ఇరుగురాల లింగయ్య, అనూషలు ఇటీవలే అనారోగ్యాల కారణాలతో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకొని వచ్చారు. ఈక్రమంలో ఆసుపత్రిల్లో జరిగిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం కోరుతూ జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్‌కి విన్నవించారని వారు తెలిపారు. ఈక్రమంలో ఆయన సిఫారుతో మంజూరైన ఇరుగురాల లింగయ్యకి రూ.60వేల, అనూషకి రూ.5వేల విలువ గల చెక్కులను పుట్ట మధుకర్ ఆదేశాలతో సర్పంచ్ పల్లెప్రతిమ అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్, రాహుల్, రాధయ్య, తదితరులున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు

రామగిరి, జనవరి18, ప్రభాతవార్త



మండలంలోని రామయ్యపల్లి, సింగిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఇటీవలే మరణించారు. కాగా వారి కుటుంబాల సభ్యులను జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. వివరాల్లోకి వేళ్లితే మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన ఇరుపాటి శ్రీదేవి, దాడి సతీష్‌లు, అదే విధంగా సింగిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన తోట లింగమ్మ, గాండ్ల మల్లేషంలు ఇటీవలే వివిధ కారణాలతో మరణించారు. కాగా వారి కుటంబాలను పుట్ట మధుకర్ పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. అదే విధంగా రామయ్యపల్లి గ్రామంకు చెందిన దొంకేన సర్వేష్, ఎంజాల రాజయ్యలు, అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈక్రమంలో వారిని పరామర్శించి అరోగ్యా విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయన వేంట ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, ు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని 4వ వార్డులో ప్రజలకు కౌన్సిలర్ అంగడి పురుషోత్తం అవగాహన కల్పించారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఇట్టి కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించబడునని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిల సేవలు అభినందనీయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

గ్రామాల్లో ఆర్ఎంపి, పిఎంపి ల సేవలు అభినందనీయమని కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. కరీంనగర్ జిల్లా ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నమనేని నర్సింహా రాజు, కోశాధికారి సంపత్‌తో పాటు కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామాల్లో అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారని, వీరిపై ప్రజలకు నమ్మకం ఉంటుందని అన్నారు. గ్రామాల్లో ఆర్ఎంపి లే కీలకమని, మీరంటే సిఎం



కేసీఆర్, హరీష్ రావుకు అభిమాని తెలిపారు. తాను ఆర్ఎంపిలకు అండగా ఉంటానని, అవసరమైనప్పుడు కాల్ చేస్తే సకాలంలో స్పందిస్తారని చెప్పారు. మీరు ఐక్యంగా ఉంటే గుర్తింపు లభిస్తుందని సూచించారు. ప్రభుత్వం తరపున గుర్తింపునకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ప్రజల నుంచి మిమ్మల్నీ ఎవరూ దూరం చేయరని తెలిపారు. ఆర్ఎంపి లు తనకు అన్నదమ్ములని అన్నారు. జిల్లాలో భవన నిర్మాణం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్య వర్గానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నమనేని నర్సింహా రాజు, కోశాధికారి యాదగిరి సంపత్ తో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి రవీందర్, జోనల్ అధ్యక్షులు దొంతుల మనోహార్, మిట్టపల్లి రాజమౌళి, కంకనాల ప్రభాకర్ రెడ్డి, కుసుమ శంకర్, కొల్ల సంజీవ్ రెడ్డి, పలు జిల్లాల, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జువ్వాడిపై ఎమ్మెల్యే వాఖ్యలు అనుచితం

**-నిరసనగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం**

**-కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావుపై ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన వాఖ్యలు అనుచితమని తెలుపుతూ నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద శాస్త్రి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ అనుచరుల అవినీతిని నిరంతరం నీలదీస్తున్న జువ్వాడి కృష్ణారావుని సహించలేక విచక్షణ జ్ఞానం కొల్పొయి బిపి, షుగర్‌లు పెంచుకుని పిచ్చి పిచ్చిగా రత్నాకర్‌రావు పట్ల అనుచితంగా మాట్లాడితే ఎమ్మెల్యే కబడ్దార్ అని హెచ్చరించారు. మాజీ మంత్రి రత్నాకర్ రావు స్వతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వ్యక్తి నిరంతరం బడుగు బలహీన వర్గాల కొరకు పోరాడిన వ్యక్తి అని అటువంటి వ్యక్తిపై ఇలాంటి వాక్యలు చేయడం హాస్యాస్పదం గతంలో రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు మీరు కాంట్రాక్ట్ సోమ్ములు డబ్బుల కొరకు ఎన్ని సార్లు వారి వెంట తిరిగి వారి కాళ్ళు మొక్కిన విషం మార్చిపోయావా పైడిమడుగు బ్రిడ్జి శాంక్షన్ కొరకు ఎన్ని సార్లు రత్నాకర్ రావు వెంట పడి కాళ్ళు మొక్కినప్పుడు దీనికి మీ బావ వెంకటేశ్వర్ రావుతో సిఫారసు చేయించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఖాదీ బోర్డులో, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటిలలో మీరు, మీ అనుచరుల చేసు_న్న అవినీతి అరాచాకాలపై నిరంతరం నిలదీస్తూ కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఆయా మున్సిపాలిటిలలో ఇళ్ళు కడుతున్న భవన యాజమానుల నుండి మీరు, మీ అనుచరులు కోట్లాది రూ.లు లూటీ చేస్తున్న విషయం నిజం కాదా, కోరుట్ల పట్టణంలో వేర్వేరు సర్వే నెంబర్‌లు చూపిస్తూ మీరు మీ అనుచరులు ప్రభుత్వ భూములు అమ్ముకున్న విషయాలు నిజం కాదా? మీరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏడు కోట్ల రూ.లకు అమ్ముడు



పోయిన విషయం నిజం కాదా? మిమ్మల్ని అప్పటి టిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సస్పెండ్ చేసిన విషయం నిజం కాదా? అతి సామాన్య సారా కాంట్రాక్టర్ నుండి వచ్చిన మీకు వేల కోట్ల ఆస్తులు ఎక్కడివి? వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి విచక్షణ జ్ఞానం కొల్పొయి ఏం మాట్లాడుతున్నావో మొదలు తెలుసుకో మొదట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, సీనియర్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హాఫీజ్, దుర్గం శేఖర్, బెజ్జారపు రాజు, గంగోని క్రాంతి, చింతకింది శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామరావుకి భారతరత్న బిరుదు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి

**-టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కమిటి కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు, చలనచిత్ర నటుడు నంద మూరి తారక రామరావు 27వ వర్ధంతి సందర్భంగా మల్లా పూర్ మండల కేంద్రంలో టిడిపి నియో జక వర్గ ప్రోగ్రాం కమిటి కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్‌కి భారతరత్న బిరుదు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన పథకాలు రెండు రూ.లకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, పక్క గృహ నిర్మాణ పథకం, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, రైతులకు స్లాబ్‌పై కరెంట్ ఇచ్చి తెలుగు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రాబోయే రోజుల్లో ఉభయ రాష్ట్రాలలో టిడిపి ఆధికారంలోకి వస్తుందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు చేపట్టి తెలుగు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారాని, తెలంగాణ రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో టిడిపి ఆధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మల్లాపూర్ మండలాధ్యక్షుడు ఎండి షాదుల్లా, ప్రదాన కార్యదర్శి కాకర్లమాధవరెడ్డి, రాజలింగం, వెంకటేశం, రంజిత్, రాజేష్, సాగర్, రాజగణేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యుత్ (ఎసిడి) చార్జీలు పెంపుదల విషయమై నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ చార్జీల పెంపుతో బలహీన వర్గాలకు ఆర్థిక భారం పడుతుందని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద, మధ్య తరగతి ప్రజలు అన్ని చార్జీల పెంపుతో నానా ఇబ్బందులకు గురవుతున్నారాని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమంగా ఉన్నారాని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి పేదలకు భారం కలగకుంఆ చూడాలని అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సెల్ మండలాధ్యక్షుడు నేరేళ్ళ శ్రీనివాస్, నాయకులు పసుల సుమన్, జరుపుల రాజు, నరేష్, లక్ష్మినారాయణ, శ్రీకాంత్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్ బాధితులను పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని కొనరావుపేట గ్రామానికి చెందిన ఇరువురు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురి కాగా వారిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. కాగా గ్రామానికి చెందిన దొంగిసారపు శంకర్, విలాసాగర్ జ్యోతికిరణ్ ప్రమాదానికి గురై చికిత ్స పొందుతున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ కృషితో గ్రామాల అభివృద్ధి

**-- సర్పంచ్ ఉదయా దేవి**

ఓదెల, ప్రభాత వార్త: సిఎం కేసీఆర్ కృషితో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ ఆకుల ఉదయా దేవి తెలిపారు. ఓదెల మండల కేంద్రంలో బుధవారం రాచర్ల కొమురయ్య ఇంటి నుండి చలిగంటి లక్ష్మి ఇంటి వరకు రెండు లక్షలు, తుడి రాయమల్లు ఇంటి నుండి తాడికొండ సుదర్శనం ఇంటి వరకు రెండు లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ ఆకుల ఉదయ దేవి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ నిధుల నుండి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. ప్రజల మౌళిక వసతుల కొరకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్న స్వామి, హరిపురం సర్పంచ్ గుండేటి మధు యాదవ్, ఉప సర్పంచ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ రాజేశం, మల్లారెడ్డి, వార్డు సభ్యులు రాచర్ల నిర్మల రాజేశం, అప్పని తిరుపతి, నాయకులు వంగ రాయమల్లు, వందెన నరసింగం, కొండ్ర లక్ష్మణ్, రేగుల సదానందం, రాచర్ల ప్రభాకర్, తుడి సమ్మయ్య, రాయమల్లు, గరిగంటి శంకర్, మాట్ల రాములు, సారయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు కేంద్రాల పరిశీలన

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో ప్రారంభించనున్న కంటి వెలుగు కేంద్రాలను బుధవారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని మేడంపల్లి, గొర్రెగుండం గ్రామాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, వైద్య సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా కంటి వెలుగు కార్యక్రమంలో 18 ఏండ్లు నిండిన కంటి చూపు మందగించిన వారిని సద్వినియోగం చేసుకునేందుకు అవగాహన కల్పించాలని, అంతేకాకుండా అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్త, వివోఏ, విఆర్ఏలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి కేంద్రాలకు రప్పించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిడివో శైలజ, ఈజీఎస్ ఈసీ మనోజ్, పంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలోనే సాధారణ కాన్పులు సాధ్యం

**-మండల వైద్యాధికారి వేణుమాధవ్**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రభుత్వ ఆస్పత్రిలోనే సాధారణ కాన్పులు సాధ్యమవుతాయని మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతకు కేసీఆర్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు కాన్పుల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి,అధికంగా నష్టపోవద్దన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల కోసం అన్ని వసతులు ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.బాలింతలకు ప్రభుత్వం అందించే ఫలాలను పొందాలన్నారు. అందులో భాగంగా మరిమడ్ల గ్రామానికి చెందిన గంటా స్వప్నకు కాన్పునుకు ఆస్పత్రికి రాగా, మగశిశువుకు జన్మనించిందన్నారు. ప్రభుత్వం అందించే కేసీఆర్ కిట్టును అందజేయడం జరిగిందన్నారు. తల్లి, శిశువులు ఆరోగ్యంగా ఉన్నారని అన్నారు.మండల ప్రజలకు మెరుగైనా వైద్య సేవలందించడంతో పాటు అందుబాటులో ఉంటామన్నారు. కంటి వెలుగును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

## విశ్వకర్మల,బ్రహ్మణ అధ్యక్ష కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్ష కార్యవర్గం ప్రమాణా స్వీకరం బుధవారం నిర్వహించారు.ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హజరయ్యారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించడం జరిగిందన్నారు.తెలంగాణ మలి దశ పోరాటంలో విశ్వబ్రాహ్మణుల శ్రీకాంత్ చారి ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు.కార్పెంటర్లు విధిగా లెబర్ కార్డు ఈ-శ్రమ్ కార్డుల తీసుకోవాలని అన్నారు.అధ్యక్షుడు ప్రవిణ్,కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,లెబర్ జిల్లా అధికారి రఫీ,సందీప్,ఎంపిటిసి దేవరకొండ చారి, జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు,వేణుగోపాల చారి,వోపా అధ్యక్షుడు రమేష్,రవిందర్,శ్రీధర్,మల్లేశం,నవీన్,సత్యం,రమేష్,కాంబోజు ముత్యం, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా విజేతలకు బహుమతులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని తిరుమల ఎల్రక్ట్రానిక్స్ 35వ వార్షికోత్సవం సందర్భంగా వినియోగదారులకు లక్కీడ్రా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హజరయ్యారు.అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ వినియోగదారులకు వస్తువులు కొనుగోలు వారికి ఉచిత బహుమతులు వార్షికోత్సవం అందజేయడం జరుగుతుందని అన్నారు.వినియోగదారులకు నమ్మకంగా తిరుమల ఎల్రక్ట్రనిక్స్ వస్తువులను అందజేయడం జరుగుతుందని అన్నారు.మొదటి బహుమతి వినోద్ కుమార్,ద్వితీయ బహుమతి సంతోష్,తృతీయ బహుమతి ప్రవీన్,చిమ్మిలు స్టౌవ్ అందజేశారు.

## ముత్తారంలో కంటి వెలుగుపై కంటి వెలుగు ట్రయల్ రన్

ముత్తారం, ప్రభాతవార్త.



నేటి నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ముత్తారం గ్రామ పంచాయతీ ఆవరణలో కార్యక్రమానికి సంబంధించి ట్రయల్ రన్‌ను బుధవారం చేపట్టారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణను వివరిస్తూ మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్, క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ కొట్టె కుమార్ ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. నేటి నుంచి ముత్తారం గ్రామ పంచాయతీలో 15 రోజులు కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని, అలాగే మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో జనభా ప్రాతిపదికన కంటి వెలుగు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో బైరి వేణు మాదవ్, వైస్ ఎంపిపి సుదాటి రవిందర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచులు నెత్తెట్ల మహేందర్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## ముత్తారం సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో 25లక్షల రూపాయల ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగినేని జగదీశ్వర్ రావు, సర్పంచ్ తూటి రజిత రఫీతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం వల్ల ముత్తారం నుంచి కాసర్ల గడ్డకు వెళ్లాలంటే దూర భారం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవిందర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వెలుమరెడ్డి సంజీవ రెడ్డి, సిరిమల్ల తిరుమల రావు, మల్యాల సతీష్, అనుము సమ్మయ్య, మల్యాల నాదం, కలవేన బాలమల్లు, అమ్ము కుమార్, తూటి లక్ష్మణ్, పెయ్యాల సారయ్య తదితరులున్నారు.

## కొనసాగుతున్న గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని 1, 5వ వార్డుల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వ హించారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా ఆయా డివి జన్లలో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సంద ర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన పరంగా విఫలమైన తీరును తెలియజేస్తూ, కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. రానున్న రోజుల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేముల రామూర్తి, నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తాండూరి శ్రీమాన్, ఈర్ల స్వరూప, తూముల మహేష్, ధరణి సతీష్, పూరేళ్ల సుధాకర్, ఎండి.సర్వర్ పాషా, దొడ్డుపల్లి జగదీష్, బొంకూరి అవినాష్, బందారి సునీల్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కొలిపాక శోభ, ఆరె సంతోష్ తదితరులున్నారు.

# కాండం తొలిచే మొగి పురుగుతో చనిపోతున్న వరి నాటు పొలాలు

**- వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలకై రైతుల ఎదిరిచూపు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** యాసంగి వరి నాటులో ఉధృతం అవుతున్న కాండం తొలిచే మొగి పురుగుతో రైతులకు నేడు అపార నష్టం వాటిల్లుతుంది. నాటు వేసిన ఇరవై నుండి నెల రోజుల్లోగా వేసిన వరి పైరు చూస్తుండగానే రంగు మారి వచ్చధనం కాస్త వసువు రంగులోకి మారి చనిపోతూ ఎండిపోతుందని చిగురుమామిడి మండలంలో వందల ఎకరాల్లో వరి పంట వేసిన రైతులు గొల్లుమంటున్నారు. ఈ తెగులు నారుమడిగా ఉన్నప్పుడు కూడా వచ్చిందని, మరో కొంత మంది రైతులు నాటిన తర్వాత ఈ కాండం తినే మొగి పురుగు వలన తెగులు వస్తుందని అంటున్నారు. వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన వరి నాట్లలో ఈ తెగులు ప్రభావం కనిపిస్తుందని, వంట వేసిన వెంటనే ఎడ లేకుండా మరో పంట వేయడం వలన కూడా ఇలాంటి తెగులు వచ్చే అవకాశం ఉన్నదని కొంత మంది రైతులు ఆరోపిస్తున్నారు. ముందుగా వేసిన వరి నాట్లు తెగులుకు దూరంగానే ఉన్నాయని ఆలస్యంగా విత్తిన వరి నాట్లే కాండం తొలిచే పురుగుతో నష్టం చేస్తున్నాయని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా మండలంలోని వ్యవసాయ అధికారులు ఈ కాండం తొలిచే మొగి పురుగుతో నష్ట పోతున్న రైతులను వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు సలహాలు ఉధృతం చేయాలని రైతులు కోరుతున్నారు.

# పురుగుల మందు డబ్బాతో మహిళా రైతు ఆందోళన



**చందుర్తి, ప్రభాతవార్త :** తన వరిధాన్యం డబ్బులు వేరే వ్యక్తి ఖాతాలో వేశారంటూ చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మహిళా రైతు కొమ్మునపల్లి బుచ్చవ్వ అనే మహిళారైతు బుధవారం చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట పురుగుల మందు డబ్బాతో నిరసన తెలిపింది. తన వ్యవసాయ భూమిలో పండించిన పంట డబ్బులు సహకార సిబ్బంది ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నల్లాను మమత ఖాతాలో జమ చేశారని మీడియా ముందు వాపోయింది. తన డబ్బు తన ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేసింది. లేకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ విషయమై సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌ను వివరణ కోరగా సెంటర్ ఇంచార్జి అనిల్ తప్పిదం వల్ల డబ్బులు పక్కదారి పట్టాయని ఈ సంఘటనపై చందుర్తి పోలీస్ స్టేషన్‌లో అనిల్‌పై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బాధితురాలికి డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏదేమైనా సింగిల్విండో నిర్వాకం వల్ల మహిళా రైతుకు తీవ్ర అన్యాయం జరిగింది.

# ఆర్ఎఫ్‌సిఎల్ కుంభకోణానికి యాజమాన్యం కూడా బాధ్యత వహించాలి

**- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న డిమాండ్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్ఎఫ్‌సిఎల్ పాత హమాలీ లోడింగ్ బాధితుల సమావేశం బుధవారం గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో జరిగింది. సమావేశంలో బాధితులను ఉద్దేశించి సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న డిమాండ్ మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్ లోడింగ్ పనుల నిమిత్తం ట్రేడ్ యూనియన్లను, ఇతర మధ్య వర్తులను నమ్మి మోసపోయిన పాత హమాలీ కార్మికులంతా ఐక్యతతో డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరి దగ్గరి నుంచి తిరిగి వసూలు చేసుకునేందుకు పోరాడితే తప్ప పరిష్కారం లేదని అన్నారు. లోడింగ్ కార్మికుల దగ్గర వసూలు చేసిన డబ్బులన్నీ తీసుకున్న ఎవరైనా సరే వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో చర్చించి బాధితులు చేపట్టే ఆందోళనకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం లోడింగ్ కార్మిక బాధితుల నుంచి ఒక కమిటీని ఎన్నుకున్నారు. అనంతుల రవీందర్, పల్లెర్ల హరీష్, బర్ల సంతోష్, గంగుల వెంకటేష్, కోవేణి రాజయ్య, ఆదేపు రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు ఐ.క్రిష్ణ, ఎ.వెంకన్న, ఈ.నరేష్ తదితరులున్నారు.

# బహుజన రాజ్యాధికారమే ధ్యేయం

**- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్**



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా అందరిని సంఘటితం చేస్తామని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడారు. ఆవరణలో ఇప్పటికి 1250 కిలోమీటర్లు తిరిగానని ప్రజలనుండి మంచి స్పందన ఉందని, బహుజనులకు మూడు పూటల అన్నం దొరకడం లేదని కెసిఆర్ ఖమ్మం సభను కోట్ల రూపాయలు పెట్టి నిర్వహిస్తూ 17 వంటకాలతో భోజనం కోసం ఖర్చు చేస్తున్నారని ,విద్యార్థులకు రూ.5 వేల కోట్లు ఫీజ్ రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం చేసుకున్నాయని అందుకే ఆరోపణలు వచ్చినా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయలేదన్నారు. ఖమ్మంలో జరిగే సభ పేదల సొమ్ముతోనే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ, కేరళ, పంజాబ్ సిఎంలను పిలిచి మీటింగ్ పెడితే తెలంగాణ ప్రజల కన్నీళ్లు ఆగవన్నారు. తెలంగాణ ఆస్తినంతా ఖర్చు చేస్తున్నారని, బిఎస్పీ పేదల భూములను కాపాడుతుందని, ఒక్క ఇంచుకూడా ప్రభుత్వానికి ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచే బిల్లును రాబోయే అసెంబ్లీ సమావేశంలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. 52 శాతం ఉన్న బిసిలకు కేవలం 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అన్యాయమన్నారు. 2018లో కొండగట్టు బస్సు ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం ఇప్పటివరకు వారిని కనీసం పరామర్శించకచ పోవడం దారుణమన్నారు. బాధితులకు భూమి, ఉద్యోగం, ఇల్లు కట్టిస్తామని, చెప్పి మోసం చేశారని తెలిపారు. నాచుపల్లిలో పేదలకు ఇచ్చిన ఎనిమిది ఎకరాల భూమిని పరిశీలించారు. 30 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇప్పుడు మళ్లీ లాక్కుంటున్నారని, అడిగితే కేసులు పెడుతూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు, పోలీసుల ప్రజల భూమిని ప్రజలకు ఇవ్వాలని కోరారు. ఈ యాత్రలో నాచుపల్లి, తుమ్మలపల్లి, శనివారం పేట, కోనాపూర్, సూరంపేట, కొడిమ్యాల గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ చిర్ర శంకర్, జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు మాంకాలి తిరుపతి, నియోజకవర్గ ఇంచార్జీ మంద రవీందర్, కొంకటి శేఖర్, మహిళా జోనల్ కన్వీనర్ స్వరూప, జిల్లా నాయకురాలు స్వప్న, నియోజకవర్గ నాయకురాలు అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిజెపిలో చేరికలు

**- బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**- బిజెపిలో రామక్రిష్టాపూర్, సందరెల్లి గ్రామాల యువకుల చేరికలు**

**ముత్తారం, ప్రభాతవార్త:** దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిజెపిలో వివిధ పార్టీల నుంచి అధిక సంఖ్యలో చేరుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు, పార్టీ మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం మంథనిలోని బిజెపి కార్యాలయంలో ముత్తారం మండలం రామక్రిష్టాపూర్, ఖమ్మంపల్లి, సందరెల్లి గ్రామాలకు చెందిన 30 మంది యువకులు బిజెపి పార్టీలో ఆయన సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు. రోజు రోజుకు మంథని నియోజక వర్గంలో బిజెపి మరింత బలపడుతుందని, రానున్న రోజుల్లో మంథనిలో బిజెపి జెండా ఎగురడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి నాంపల్లి రమేష్, సీనియర్ నాయకులు ఎడ్ల సదాశివ్, సబ్బాని సంతోష్, చిలువేరి సతీష్, బోయిని నారాయణ, కొరబోయిన మల్లికార్జున్, పోతరవేణి క్రాంతి కుమార్, అయింటి మల్లేష్, సూరం రమేష్, ఈసంపల్లి శ్రీనివాస్, యువ నాయకులు ఎడ్ల సాగర్, పార్వతి విష్ణు, తోట నాగరాజు, ఉప్పు వరుణ్ తదితరులున్నారు.



# ఎదిగే వాళ్లను అవమానించే వాళ్ళు ఎక్కువైతున్నారు

**- బీసీ నినాదంతో ఇంటిఇంటికి వెళ్లాల్సిన అవసరం ఉంది : పుట్ట మధు**



**రామగిరి, జనవరి18, ప్రభాతవార్త:** ఆస్తులు అంతస్తులు లేకపోయిన చద్దన్నం తిని కష్టపడి పైకెచ్చానని, పేదప్రజలకు న్యాయం చేయాలని లక్ష్యంతో ఎదుగుతూ ముందుకెళ్తుంటే అవమానించే వాళ్ళు ఎక్కువైతున్నారని, ఇకా బీసీ నినాదంతో ప్రతి ఇంటింటికి వెళ్లాల్సిన అవసరం ఉన్నదని జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. వివరాల్లోకి వెళ్తితే బుధవారం రామగిరి మండలంలోని సాయిరాం గార్డెన్‌లో శ్రీరామ మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటీ వార్షికోత్సవ సమావేశం జరిగింది. ఈసమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ ముందుగా నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తులు అంతస్తులు లేకపోయిన చద్దన్నం తిని ఆత్మగౌరవంతో మున్నూరు కాపులుగా కష్టపడి పైకెచ్చామని, అదే విధంగా పేదప్రజలకు న్యాయం చేయాలని లక్ష్యంతో ముందుకెళ్తుంటే మున్నూరు కాపుగా నేను ముందుకెళ్తుంటే అవమానించే వాళ్ళు ఎక్కువైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కాపు సంఘంలోని ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించి గౌరవంగా బతుకమంటే కొందరు బానిసలుగా ఉంటామంటున్నారని వివారణ వ్యక్తం చేశారు. తాను చిన్నతనంలోనే తల్లి దండ్రులను కోల్పోయిన బాధపడకుండా బానిసగా బతుకకుండా మున్నూరు కాపులో పుట్టినందుకు పెద్దలు చెప్పిన మాటలు పాటిస్తూ గౌరవంగా బతుకున్నాని అన్నారు. అయ్యా బాంచెన్ అంటూ రేపటి బావితరాలకు ఆదర్శంగా ఉండాలనేది మున్నూరు కాపు కులంలో పుట్టినందుకు తన లక్ష్యంగా ముందుకెళ్తున్నానని అన్నారు. కొందరు మన సామాజిక వర్గంకు చెందిన వాళ్లే మనల్ని తక్కువ చేసేలా ప్రవర్తించడం బాధకరమన్నారు. పదవిల కోసం, చిన్నచిన్న పనుల కొరకు ఆశించే స్థాయిలో ఉన్నంత కాలం ఏ కులమైనా బాగుపడదని ఆయన హితువపలికారు. ప్రస్తుతం బీసీ నినాదం, బహుజన వాదం బలపడుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే తనకు కులం లేదంటూ ప్రచారం చేస్తుందని ఆయన విమర్శించారు. కులం లేని వ్యక్తులు 40ఏళ్ల గెలిపిస్తే ఏం చేశారోనని ప్రశ్నించాల్సిందని పక్కన పెట్టారన్నారు. నాలుగేళ్ల ఎమ్మెల్యేగా పనిచేసిన బీసీ బిడ్డను ప్రశ్నిస్తూ, అవమానించే వాళ్ళు ఎక్కువైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నియోకవర్గంలో జరిగిన వివిధ సంఘటనలని ఆయన వివరించారు. ఇప్పటికైనా కులంలేదని చెప్పుకునే నాయకుల వద్ద బానిసలుగా ఉంటున్నారంటే సమాజం ఎటూ పోతుందో అర్థం కావడం లేదన్నారు. నియోకవర్గంలోని మున్నూరు కాపులే కాకుండా ఇతర కులాలను చైతన్యం చేస్తూ బీసీ నినాదంతో ప్రతి ఇంటింటికి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయ్యే రోజుల్లో మంథనిలో బీసీ కులంకు చెందిన వారే ఎమ్మెల్యే కావాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. ఈకార్యక్రమంలో మంథని మునిపాల్ చైర్పర్సన్ పుట్ట శైలజా, ఎంపిపి ఆరేళ్లి దేవక్క, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శంకేషి రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులు, మున్నూరు కాపు సంఘం కుల పెద్దలు, బీసీ సంఘాల నాయకులు తదితరులున్నారు.

# ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెట్టవద్దు

- మాస్టర్ ప్లాన్ నుండి గ్రామాలను తొలగించాలి
- మంత్రి కెటిఆర్ ప్రకటన చేయాలి - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌లో చేర్చడంతో ప్రజల్లో నెలకొన్న ఆందోళనకు ప్రభుత్వమే కారణం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామాన్ని బుధవారం సందర్శించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రెండు పంటలు పండే సాగు భూములను మాస్టర్ ప్లాన్‌లో చేర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మాస్టర్ ప్లాన్ తమ గ్రామ భూములను తొలగించే వరకు ఉద్యమిస్తామన్నారు.అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ముసాయిదా మీకు తెలియకుండానే వచ్చిందా ప్రజలతో చర్చించాల్సిన బాధ్యత మీకు లేదా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు.మాస్టర్ ప్లాన్ తాత్కాలికంగా నిలిపివేయడం కాదు జీవోలు పూర్తిగా రద్దు చేయాలని,మాస్టర్ ప్లాన్ నుండి గ్రామాలను తొలగిస్తూ ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.పట్టణానికి కావాల్సిన మాస్టర్ ప్లాన్‌లో పరిసర గ్రామాలను చేర్చడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించకుండా రిక్రియేషన్ జోన్,ఇండస్ట్రీయల్ జోన్,పబ్లిక్ సెమీ,పబ్లిక్ జోన్ చేర్చడంతో రైతుల భూములపై హక్కులను లాక్కుంటున్నారని విమర్శించారు.పరిసర గ్రామాలను మాస్టర్ ప్లాన్ నుండి తొలగిస్తున్నట్లు మున్సిపల్ చేయాలని సూచించారు.ప్రజల్లో నెలకొన్న ఆందోళనలు తొలగించేలా ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# బిజెపి బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి




- ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామం నుండి ఈనెల 22వ తేది నాడు ప్రజాగోస-బిజెపి భరోసా పేరుతో బైక్ ర్యాలీ ప్రారంభమై మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ తీసి చివరగా గొల్లపల్లి మండల కేంద్రంలో ముగుస్తుందని ఈ కార్యక్రమానికి ముఖ అతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపి డా.గడ్డం వివేకావెంకటస్వామి పాల్గొంటారని కాబట్టి బిజెపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యాక్షులు గాజుల మల్లేషం,జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఒరగంటి చంద్రశేఖర్, స్వఛ్చ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచె రాజేష్,జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం,మహిళ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతకింద అనసూర్య గొల్లపల్లి మండల ఇంచార్జీ కొక్కు గంగాధర్, మండల అధ్యక్షులు కట్ట మహేష్,బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలి

- 45శాతం కాదు... నూరు శాతం ఇవ్వాల్సిందే
- వసూలు చేసింది ఎంత - ఎంత మందికి ఇచ్చిందెంత
- శ్వేత పత్రం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు కేవలం 45 అంతకంటే తక్కువ శాతం ఇచ్చి చేతులు దలుపుకుంటే సరిపోదని, వారికి నూటికి నూరు శాతం వాపస్ చెల్లించి న్యాయం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి కె.విశ్వనాథ్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి దాముక లచ్చన్న ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరుతో భారీ కుంభ కోణం జరిగిందని, అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయలు పూర్తి స్థాయిలో వాపస్ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు న్యూడెమోక్రసీ పార్టీ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. చివరకు కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డ సందర్భంలో ఒక అఖిల పక్ష కమిటీ ఏర్పాటు చేశారు. ఆ అఖిల పక్షం వాయిదాలతో కాలయాపన చేశారని వారు ఆరోపించారు. అసలు ఎంత మంది యువకుల నుంచి ఎన్ని కోట్ల రూపాయలు వసూలు చేశారు. ఈ వసూలు చేయడానికి 78 మంది దళారులు సైలెంట్ పైరవీకారులు ఉన్నారో పూర్తి వివరాలు ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వసూలు చేసిన డబ్బులలో ఎంత ఖర్చు అయ్యింది అనే పూర్తి వివరాలు బట్ట బయలు చేయాలని బాధితులు గాకుండా పట్టణంలో కొంత మంది ప్రముఖులు అనుకుంటున్న వారికి కోట్లాది రూపాయలు వారికి ఇచ్చిన లంచాలను తిరిగి వసూలు చేయాలని, ఈ వివరాలు పూర్తి స్థాయిలో ప్రకటించాలని న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పేర్కొన్నారు. అలాగే వారు అఖిల పక్షం పేరుతో కాలయాపన తప్ప కార్మికులకు న్యాయం జరగలేదని ఆరోపించారు. ఇక ఎర్ర జెండా పార్టీ నాయకులు కార్మిక వర్గానికి అన్యాయం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధిత కార్మికులు ఇప్పటికైనా పోరు మార్గాన్ని ఎంచుకోవడమే తప్పా మరో పరిష్కారం లేదని పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో హమాలీ కార్మికుల మూడో టెండర్ రాబోతున్నదని వారు గుర్తు చేశారు. మొదటి టెండర్‌లో హమాలీ ఉద్యోగాల కోసం డబ్బులు పెట్టిన కార్మికుల పరిస్థితి గంధరగోళంగా ఉండే పరిస్థితి కూడా ఉంటుంది. అఖిల పక్షం పేరుతో పార్టీల కాలయాపన చేస్తున్నారు తప్పా బాధితులకు మాత్రం పూర్తి స్థాయిలో న్యాయం జరగడం లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోకుడా మీ స్వతంత్ర కార్యాచరణతో ముందుకు సాగాలని, మీ శక్తికి తోడు విప్లవ ప్రజాతంత్ర శక్తులను కూడా కూడగట్టుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రతీ డివిజన్ అధ్యక్షుడు సోల్జర్‌లా పని చేస్తూ ప్రజలకు కాంగ్రెస్‌ను మరింత దగ్గర చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతీ డివిజన్ అధ్యక్షుడు సోల్జర్‌లా పని చేస్తూ ప్రజలకు కాంగ్రెస్‌ను మరింత దగ్గర చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని సాయిలీలా రెసిడెన్సీలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో రామగుండం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన డివిజన్ అధ్యక్షుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు తిరుగుతూ బూత్ కమిటీలను వేసి ప్రజల్లో కాంగ్రెస్‌ను మరింత బలపరచాలని అన్నారు. అదేవిధంగా టిపిసిసి ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహించబోతున్న హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం ద్వారా ధరణి పోర్టల్‌తో రైతులు పడుతున్న అవస్థలను ప్రతీ గడపకు చేరవేయాలని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, రైతులకు ఉపయోగపడే పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదరబోయిన రవి కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, గాధం విజయానంద్, పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి యుగేంధర్, బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్‌తోపాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, ఎస్సీ, బిసి, మైనారిటీ సెల్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## మాగ అమావాస్య జాతరకు పోలీసు బందోబస్తు

- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు
- జాతర ఏర్పాట్ల పరిశీలించిన డీఎస్పీ నాగేంద్రచారీ



**కోనరావుపేట,ప్రభాతవార్త:** మాగ అమావాస్య జాతరకు పోలీసు బందోబస్తు నిర్వహిస్తామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ అన్నారు.బుధవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 21న నిర్వహించే జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా నిర్వహించే మాగ అమావాస్య జాతరకు ఎప్పటిలాగే పోలీసులు బందోబస్తు నిర్వహించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా జాతరలో పోకిరిల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ అధికారులతో జాతర ఏర్పాట్ల పై సమీక్షించారు. ఆయన వెంట సర్పంచ్ కొక్కుల భారత,ఉపసర్పంచ్ రాంరెడ్డి, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్,ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు కొక్కుల నర్సయ్య, ఆలయ అర్చకులు కిష్టస్వామి, లక్ష్మణచారీ పాల్గొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

**వేములవాడ, ప్రభాతవార్త :** తిప్పాపూర్‌లోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 12 లక్షల 50 వేల రూపాయల నిధులతో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి 6వ వార్డు కౌన్సిలర్ నీలం కళ్యాణి శేఖర్‌తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా ఈ సులభ్ కాంప్లెక్స నిర్మించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎమ్మెల్యే రమేష్‌బాబు సూచనలతో ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణంలోని మిగతా చోట్లలో కూడా సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి మున్సిపల్ నుండి అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, పట్టణ ప్రజలకు మౌళిక వసతులు కల్పిస్తూ అభివృద్దే ధ్యేయంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష , ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మహేష్‌రావు, స్థానిక కౌన్సిలర్ నీలం కళ్యాణి శేఖర్, కౌన్సిలర్లు జోగిని శంకర్, కందుల శ్రీలత క్రాంతి, ఏఈ నరసింహస్వామి సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో మనందరం భాగస్వామ్యం కావాలి

## - కుల వృత్తులకు ఆధునిక ఎలక్ట్రికల్ పరికరాల పంపిణీ చేసిన చెన్నమనేని వికాస్ దీప దంపతులు

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రాచీన హస్త కళలు, చేతి వృత్తులను ప్రోత్సహించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకొని ప్లాస్టిక్ రహిత, చైనా వస్తువులను దూరంగా ఉంచాలని ప్రతిమ ఫౌండేషన్ అధ్యక్షులు చెన్నమనేని వికాస్-దీప దంపతులు అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని 20వ వార్డులో కుమ్మరి కులస్తులకు నూతన ఆధునిక ఎలక్ట్రికల్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికాస్-దీప మాట్లాడుతూ మన అందరిదీ ఒకటే భూమి ఒకటే కుటుంబం కలిసికట్టుగా భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని సూచించారు. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కులవృత్తులచే చేయబడిన వస్తువులను వినియోగించుకోవాలన్నారు. బంకమట్టితో తయారు చేయబడిన కుండలు పర్యావరణానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు చేతి వృత్తులను ప్రోత్సహించడం వలన వివిధ కుల వృత్తుల వారికి జీవన ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత స్వయం ఉపాధితో వారి కాళ్లపై వారు నిలబడి తోటి వారికి ఆదర్శంగా నిలబడాలని యువతకు సూచించారు. కోనరావుపేట మండలంలో యువతీ యువకుల కొరకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహాలతో వివిధ రంగాలలో జాబ్



సీకర్స్ కాదు.. జాబ్ గివెర్స్‌గా కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు, 20వ వార్డు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, (శాలివాహన) కుమ్మరి కుల సభ్యులు, వార్డు ప్రజలు, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 317 బదిలీ అవకాశం ఉపాధ్యాయులకు ఇవ్వాలి

**చందుర్తి, ప్రభాతవార్త :** జీవో 317 బదిలీ అవకాశం ఉపాధ్యాయులకు కల్పించాలని ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్టీయు క్యాలెండర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో ద్వారా ఇదివరకే స్థానిక జిల్లా వదిలీ ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు



ఇప్పుడు జరిగే బదిలీల్లో అవకాశం కల్పించాలని, ఇది వరకే స్థానికత వదిలి, కొత్త జిల్లాలో మారుమూల గ్రామాల్లో పనిచేసు_్తన్న వారికి అవకాశం ఇవ్వకపోతే అన్యాయం చేసినవారు అవుతారన్నారు. అలాగే పండిట్ పీఈటి అప్డేషన్ వెంటనే పూర్తి చేయాలని, పిఎస్ హెడ్ మాస్టర్ పోస్టులు, మోడల్ స్కూల్, కేజీబివి పాఠశాలలలకు కూడా వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, విక్రృతి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహుడి కళ్యాణం కనులారా వీక్షించి తరించండి



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మాఘ అమావాస్య సందర్భంగా చిన్నచీకోడు గ్రామంలోని స్వయంవ్యక్త_ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం నందు స్వామివారి కళ్యాణం, రథోత్సవం, జాతర మహోత్సవములు, అంగ రంగ వైభవంగా జరుగుతాయని భక్తులు స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించి తరించాలని ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి కమిటీ వారు భక్తులను కోరారు. కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20వ తేదీ శుక్రవారం రోజున లక్ష్మీ నరసింహస్వామి ఊరేగింపు సేవ, విశ్వక్సేనారాధన, ఆచార్య అనుగ్రహ పూర్వక వాసుదేవ పుణ్యావచనము, స్వామివారి తిరుకళ్యాణం, పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, 21న శనివారం రోజున స్వామివారి నిజ మూలమూర్తులకు మాఘ అభిషేకం ప్రత్యేక పూజ, సహస్ర నామార్చన, గిరిప్రదక్షిణ (బండ్ల తిరుగుట), 22 ఆదివారం రోజున స్వామివారి రథోత్సవం జరుగునని కావున చీకోడు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి కమిటీ వారు భక్తులను కోరారు.

# నాగాయపల్లిలో రోడ్డు ప్రమాదం

## - కారు బస్సు ఢీ.. పలువురికి గాయాలు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మండలం నాగాయపల్లి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. కోరుట్ల నుండి వేములవాడకు వస్తున్న కారు, వేములవాడ నుండి కోరుట్ల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని క్షతగాత్రులను పోలీసు వాహనంలో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### మానవత్వం చాటుకున్న చందుర్తి సీఐ

వేములవాడ మండలం నాగయ్యపల్లి వద్ద ఆర్టీసీ బస్సు కారు ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలై కొట్టుమిట్టాడుతున్న సమయంలో పోలీసు వాహనంలో చందుర్తి నుండి వేములవాడకు వెళ్తున్న చందుర్తి సిఐ కిరణ్ కుమార్ ప్రమాదంలో గాయపడ్డ వారిని హుటాహుటిన పోలీసు వాహనంలో వేములవాడ



ఏరియా ఆసుత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారు కరీంనగర్ జిల్లా సదాశివపురంకు చెందిన వారిగా గుర్తించారు.

# తంగళపల్లిలో నేటి నుంచి కంటి వెలుగు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలో గురువారం నుండి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వైద్యాధికారి స్నేహ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఆమె మాట్లాడుతూ నిన్నటి రోజున మాక్ డ్రిల్ పూర్తి చేశామని, గురువారం తంగళపల్లి, నేరెళ్ల, చీర్లవంచ గ్రామాలలో కంటి వెలుగు కేంద్రాలు నడుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రేఖ, రామకృష్ణ పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు ఎంతో కీలకం

## - సిరిసిల్ల అసెంబ్లీ బిజెపి పార్టీ ఇంచార్జి రాణి రుద్రమ



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో మండల శక్తి కేంద్ర ఇంచార్జీల సమావేశంలో సిరిసిల్ల అసెంబ్లీ పాలక్ రాణి రునరదమదేవి, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణి రుద్రమదేవి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలే కీలకమని పేర్కొన్నారు. శక్తి కేంద్రాల ఇంచార్జిలు రాబోవు రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతిఒక్క కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు సురువు వెంకట్, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు కోల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిలు రాజు యాదవ్, రాజు, ఓబిసి మోర్చా అధ్యక్షుడు కాళీ చరణ్, శక్తి కేంద్రాల ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - ఎంపీపీ పడగల మానస




**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో రెండోదశ కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను ఎంపీపీ పడగల మానస పరిశీలించారు. కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఎంపీపీ ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం కోసం ప్రతిఒక్కరూ శ్రమించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత రవీందర్, ఎంపిడివో లచ్చాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల గౌడ సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా మోహినికుంట గ్రామానికి చెందిన మోతే బాలరాజ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఉపాధ్యక్షుడిగా గడ్డమీది రామచంద్రంగౌడ్, కదిరే సత్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా అక్కపల్లి రాజారాంఔగడ్, కోశాధికారిగా గున్నాల వెంకటస్వామిగౌడ్, అధికార ప్రతినిధిగా తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా బండిపల్లి అశోక్‌గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి సంఘం సభ్యుల అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. అధ్యక్షుడిగా తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతే భూమాగౌడ్, నరసింహులుగౌడ్, రాజుగౌడ్, రఘుపతిగౌడ్, వెంకట్‌గౌడ్, మోతే కిషన్, పల్లె దేవరాజుగౌడ్, ఆయా గ్రామాల గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు బయలుదేరిన జమ్మికుంట నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

బుధవారం ఖమ్మంలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు జమ్మికుంట పట్టణంతో పాటు మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్శ్యాం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపించిందో రాష్ట్రాన్ని అదే విధంగా భారతదేశాన్ని కూడా భారత రాష్ట్ర సమితి అభివృద్ధి పథంలో నడిపిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ దేశాన్ని



దోచుకోవడమే కాకుండా పెట్టుబడుదారులకు ప్రభుత్వ భాగస్వామ్య సంపదలు కూడా అమ్మడంలో విజయం సాధించిందని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు నూకల చెల్లాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వందకు వంద శాతం బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పోల్సాని తిరుపతి రావు, పాపక్కపల్లి సర్పంచ్ మహేందర్, తనుగుల సర్పంచ్ వసంత రామ స్వామి, దళిత బంధు కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ఏర్పాట్ల పరిశీలన

### -- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### -- డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జువేరియా

జమ్మికుంట, ప్రభాత వార్త:



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంట డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, డాక్టర్ అనిల్ కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సాజిద్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, ఆప్తమాలిక్ ఆఫీసర్ జలంధర్, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న క్షేత్రంలో అక్టోపస్ బలగాల మాక్ డ్రిల్

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో బుధవారం రాష్ట్ర అక్టోపస్ ప్రత్యేక బలగాల ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండగట్టులో టెర్రరిస్టుల దాడులు భక్తులను హైజాక్ చేయడం, టెర్రరిస్టుల దాడులను తిప్పికొట్టడం వంటి అంశంపై ఆక్టోపస్ ప్రత్యేక రీతిలో రిస్క్ ఆపరేషన్ వంటి రూపకల్పనతో భక్తులను రక్షించుకునే చర్యలను పోలీస్ బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలలో పోలీస్ సాయుధ బలగాలు టెర్రరిస్టుల అంతం చేయడం, ప్రత్యేక బలగాల సాయుధ కౌంటర్, ఎదుర్కొనే చర్యలు, జాగ్రత్తలు, పోలీసులు మాక్ డ్రిల్ రూపంలో ఆక్టోపస్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు బలగాలు కూడా ఈ జాయింట్ ఆపరేషన్‌తో పాటు స్థానిక పోలీసులు బలగాలు కూడా ఈ జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. జగిత్యాల జిల్లా ఎస్పి సింధూశర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆక్టోపస్ డిఎస్పి శ్రీనివాస్ రావు, జగిత్యాల డిఎస్పి ప్రకాష్, మల్యాల సిఐ రమణామూర్తి, మల్యాల ఎస్ఐ చిరంజీవితో పాటు ఆక్టోపస్ పోలీస్ బలగాలు 60 మంది, స్థానిక పోలీసులు 60 మంది కూడా మా మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభకు తరలిన తిమ్మాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా భారతదేశానికి తెలంగాణ గడ్డ మీద నుంచి సందేశం ఇచ్చేందుకు సిఎం కేసీఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు ఇతర రాష్ట్రాల సిఎంలు అరవింద్ కేజ్రీవాల్, పినరయ్ విజయన్, భగవంత్ సింగ్ మాన్, ఉత్తరప్రదేశ్ మాజీ సిఎం అఖిలేష్ యాదవ్, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా వంటి మహామహులు హాజరవుతున్న సందర్భంగా విజయవంతం చేయుటకు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలుతున్నారు. వంతడుపుల సంపత్, ఖమ్మం కృష్ణ, పారునంది జలపతి, కొమ్ము సంపత్, ఎల్కపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## తాటిచెట్టు ప్రమాద బాధితుడికి ఆర్ధిక సహాయం అందజేత

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం శానకొండ గ్రామానికి చెందిన గాజుల రామన్న గౌడ్ గత నెలలో వృతిరీత్యా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారీ క్రింద పడడం జరిగింది. వివిధ ప్రచార మాధ్య మాల ద్వారా విషయం తెలుసు కున్న సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ వారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు సమాచారం అందించి వారి సహాయంతో తాడి కార్పొరేషన్, బిసి కార్పొరేషన్ చైర్మన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం సమాచారం అందించగా వారు వెంటనే స్పందించి ఆసుపత్రి ఖర్చుల కోసం తక్షణ సహాయం కింద 15వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్, జిల్లా కో ఆర్డినేటర్ బూరుగు మహేష్ గౌడ్, ఓదెల మండల అధ్యక్షులు నల్లగోని వెంకటేష్ గౌడ్‌లు పాల్గొన్నారు. బాధితుడు గాజుల రామన్న గౌడ్ కుటుంబ సభ్యులు బిసి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, పాముకుంట్ల రవీందర్ గౌడ్, లోన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్, సర్వాయి పాపన్న గౌడ్, సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఏఎన్ఎం, హెడ్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్‌లో గల బాలికల వసతి గృహంలో ఏఎన్ఎంతో పాటుగా హెడ్ కుక్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మల్యాల మండల విధ్యాధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పోస్టులకు తగిన అర్హత కలిగిన అభ్యర్ధులు ఈనెల 19 నుండి 21 లోగా కేజీబివి స్పెషల్ ఆఫీసర్‌కు అభ్యర్ధులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్ధుల మెరిట్ ప్రకారం ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని వినతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ఉద్యోగాలను, వ్యాపారాలను పక్కన పెట్టి తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధనే ధ్యేయంగా పని చేసిన ఉద్యమకారులు గుర్తింపునకు నోచుకోకుండా, ఆత్మగౌరవం లేకుండా జీవిస్తున్నారని, అలాంటి ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ ఎంపిడిఓ కార్యాలయంలో కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మికి తెలంగాణ ఉద్యమ కారులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20శాతం వాటా కేటాయించాలని, తద్వారా రాబోయే రోజుల్లో ఉద్యమకారులు మీవెంటే ఉంటారని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, ఉద్యమకారులు మెదరి లింగస్వామి, పంతకాని రవి, మట్ట రాజయ్య, గుర్రం శంకర్, మట్ట రాధ, మేకల శ్రీనివాస్, చొప్పరి నారాయణ, చొప్పరి తిరుపతి తదితరులున్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పి చైర్మన్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని కమాన్‌పూర్, గుండారం, నాగారం, రొంపికుంట గ్రామాల్లో పలు కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను బుధవారం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేఇధంగా ఇతర కారణాల వల్ల బాధపడుతున్న వారిని జడ్పి చైర్మన్ పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, సర్పంచ్‌లు నీలం సరిత శ్రీనివాస్, ఇటవేన కొమురమ్మ, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ చిందం తిరుపతి, బాద్రపు మల్లేష్, కొయ్యడ రవి, ఆకుల గట్టయ్య, బొల్లపల్లి శంకర్ గౌడ్, దండె కిషన్‌తోపాటు తదితరులున్నారు.

## కంటి వెలుగు ట్రయల్ రన్ పరిశీలన

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తున్న ట్రయల్ రన్ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రవూఫ్ ఖాన్ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలం సరిత, ఎంపిడిఓ విజయ్ కుమార్, కార్యదర్శి మింగాని హరీష్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాలలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించిన టిడిపి నాయకులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో బుధవారం మాజీ సిఎం స్వర్గీయ ఎన్‌టిఆర్ 27వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామగిరి మునీందర్, ముకుందు ఆంజనేయులు, షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

నేరడిగొండ, ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న కలపను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దూద్‌గండి వద్ద కలప దుంగలను కొట్టి ఉంచారు. ఈవిషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గణేష్, బీట్ ఆఫీసర్‌లు కలప దుంగలను పట్టుకున్నారు. ఈకలపను ట్రాక్టర్‌లో ఇచ్చోడ టింబర్ డిపోకు తరలించారు.

## బాధిత కుటుంబానికి గౌడసంఘం ఆర్థిక సహాయం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్‌గౌడ్ ఇటీవల గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల రామగౌడ్, జిల్లా కార్యదర్శులు నాగేష్‌గౌడ్, పవన్‌గౌడ్‌లు పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజురా సర్పంచ్ ముత్తగౌడ్, లోకేశ్వరం మండల గౌడ సంఘం అధ్యక్షులు ఇన్సరపు రమేష్‌గౌడ్, స్వామిగౌడ్, మాజీ ఎంపిటిసి భూమాగౌడ్, పుస్పూర్ మాజీ సర్పంచ్ గంగామణి, తదితరులు ఉన్నారు.

## ప్రమాదపుటంచున విద్యుత్ స్థంభం

### - భయాందోళనలో కాలనీవాసులు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ఇందిరమ్మ కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలతో విద్యుత్ స్థంభం నేల పూర్తిగా కోతకు గురైంది. దీనిని మరమ్మత్తు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విద్యుత్ స్థంభం ఎప్పుడు పడిపోతుందోనని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. గత నాలుగు నెలలుగా ఇదే పరిస్థితి వర్షాలు పడినప్పుడల్లా విద్యుత్ స్థంభాల నేల కోతకు గురై ఎప్పుడు పడిపోతుందోనని భయాందోళనలతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటున్నారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో జేసీబీ ద్వారా తీసిన గోతులు, ఆ విద్యుత్ స్థంభం ఎప్పుడు పడిపోయేది తెలవదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ వహించి ప్రజల సౌకర్యార్థం మరమ్మత్తులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

తిర్యాని,ప్రభాతవార్త:

క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. తిర్యాని మండలంలోని గడల్‌పల్లిలో ఈ నెల 21న పహండి కూపర్ లింగో కట్ ముండా ముట్టి పూజ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీల కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ముఖ్య అతిథిగా హాజరయ్యి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఆరోగ్యవంతమైన పోటీతో ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాపోటీలను విజయవంతం చేయాలని ఆయన క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎస్సై చుంచు రమేష్, గడల్‌పల్లి, ఖైరిగూడ సర్పంచ్‌లు మడావి గుణవంత్ రావు, కుర్సెంగ బాదిరావు, కుడ్మెత కిష్టు, వెడ్మ తెలంగరావు, పిడి శ్రీనివాస్, సుభాష్, లింగారావు, జైతు, సిడాం సత్పత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ



ఆదిలాబాద్, ప్రభాతవార్త:

వార్త దినపత్రిక 2023 నూతన క్యాలెండర్‌ను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఆదిలాబాద్ డీపీఆర్‌ఓ భీమ్‌కుమార్‌లు ఆవిష్కరించారు. ఎక్కడ తప్పులు జరగకుండా చూసుకుంటూ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రజల కష్టాలు వారి కష్టాలుగా భావించి ఎన్నో కష్టాలను తీరుస్తున్న వారు జర్నలిస్టులేనని ఎంపీ సోయంబాపురావు అన్నారు. దిన పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పని చేస్తూ పథకాల ఫలాలను ప్రజలకు అందించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ముందుకెళ్తారని కోరారు. ఈకార్యక్రమంలో వార్త దినపత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో గోపతి సత్తయ్య, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో బేత రమేశ్, ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్‌చార్జి క్యాతం రాజేశ్, ఆదిలాబాద్ స్టాఫ్ రిపోర్టర్ నందకుమార్, ఆర్‌సీలు శివకృష్ణ, పురుషోత్తం, జిల్లా ఫోటోగ్రాఫర్ చారి, రిపోర్టర్లు ఉన్నారు.

## ఆర్‌ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లాలో ఆర్‌ఎంపీ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆర్‌ఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామోజీ వీరాచారి అన్నారు. బుధవారం మండలంలోని సుంకిడి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో ఆర్‌ఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈనెల 20వ తేదీన జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఆర్‌ఎంపీ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈఆవిష్కరణకు జిల్లా ఎమ్మెల్యేలు జోగురామన్న, రాథోడ్ బాపురావులతో జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యశాఖ అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాళ్లబండి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కావటి రమేశ్‌యాదవ్, మోహన్, అశోక్‌సింగ్, ఉమేశ్, వెంకట్ రమణ యాదవ్ పాల్గొన్నారు.

## చోరీకి గురైన వాహనం

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మంగళవారం రాత్రి వడూర్‌రోడ్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల పక్కగల ఇంటి యాజమాని బాలకృష్ణ ఇంటి ఎదుట పెట్టిన బైక్ దొంగతనానికి గురైంది. బైక్ (టీఎస్01ఈఎం0972)ను దొంగలు ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియరాలేదు.

## రామకృష్ణాపూర్ సిహెచ్‌పిని తనఖీ చేసిన కార్పోరేట్ ఇన్స్‌పెక్షన్ టీం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

ఎస్వోటు జియం కృష్ణారావు, ఏఎస్ఓ ఓదెలు ఆధ్వర్యంలో కార్పోరేట్ ఇన్స్‌పెక్షన్ టీం బుధవారం రామకృష్ణాపూర్ సిహెచ్‌పి ఆవరణలో ఉన్న యంత్రాలు, బంకర్లు, క్రషన్, గాంట్రీలు, అండర్ గౌండ్ బంకర్లు, యార్డు, ఇంటర్నల్ రోడ్లు, మెరిట్ యూనిట్, కన్వేయర్ బెల్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రికార్డులను, ఎస్ఓపిలను పరిశీలించి అన్నింటిపై కార్పోరేట్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా రక్షణ అధికారి ఓదెలు మాట్లాడుతూ గతంలో కంటే క్లీనింగ్, మెయింటెనెన్స్, సేఫ్టీపై అవగాహన చాలా మెరుగైందని, కార్మికులు 100 శాతం పిపికిట్, రేడియం జాకెట్ మెయింటేన్ చేయడం శుభసూచకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్షన్ టీం కార్పోరేట్ డిజియం (ఈ అండ్ ఎం) సోమయాజులు, ఎస్.ఈ కార్పోరేట్ గాబ్రియెల్, ఈఈ ఆర్కే1ఏ రాజు, డిజియం (సిహెచ్‌పి) బాలాజీ భగవతి, డివైఎస్ఈ (సిహెచ్‌పి) చంద్రమౌళి, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## నాగోబా ఆలయ అభివృద్ధికి కృషి

### - నాగోబా ఆలయ చైర్మన్ మెస్రం తుకారాం



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

నాగోబా దేవస్థానం ట్రస్ట్ బోర్డు కమిటీ చైర్మన్‌గా మెస్రం తుకారాం ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాగోబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు ముందు నాగోబా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగోబా ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన వంతు కృషి చేస్తానని నూతన చైర్మన్ పేర్కొన్నారు. అనంతరం ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేణుక నాగనాథ, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్, కోసు కటోడ, హనుమంతు, ప్రధాన్ దాదారావ్, బాధిరావ్, ఈఓ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై ఇంటింటికి ప్రచారం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ బుధవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి రాష్ట్ర మహిళ కమిసన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, ఎంపీపీ పోటే శోభాబాయి సాయినాథ్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగ గాంధారి సుంకటరావ్, జడ్పీటీసీ అర్క పుష్పాలత, మాజీ జడ్పీటీసీ సంగీత మారుతిలకు కంటి వెలుగు కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ బలిరాం, ఏఎన్ఎం జ్యోతి, లక్ష్మి, కాంత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ 27వ వర్ధంతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌక్‌లో నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌక్‌లో ఆయన చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పార్లమెంట్ యూత్ అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న ఆధ్వర్యంలో పార ్లమెంట్ అధ్యక్షులు గొ ల్లపల్లి ఆనంద్ అధ్య క్షతన అన్నదాన కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ చౌక్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని తక్షణమే పెట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతి నిధి అల్లూరి రాజారెడ్డి, ఆత్మరాం , రాజేశ్వర్, యూత్ అధ్యక్షులు నాగన్న, భూమన్న, రఫీక్, ఓమన్న, ప్రభాకర్, సంతోష్‌రెడ్డి, అహ్మద్, రాములు, సుభాష్, గంగారెడ్డి, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.



# కంటివెలుగు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

కంటి వెలుగు క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. బుధవారం రోజు పలు గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతీ క్యాంపులో వీల్‌చైర్, వైటింగ్ హాల్‌లో 50 కుర్చీలు ఏర్పాటుచేయాలని జూమ్ మీటింగ్‌లో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తిచేయడం జరిగిందని, ఈనెల 19న జిల్లా కేంద్రంలోని ఎళ్లపెల్లిలో ఉదయం 9 గంటలకు కంటి వెలుగు శిభిరాన్ని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిచే లాంఛనంగా ప్రారంభించి



కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. బుధవారం కుంటాల మండలం నందన్, మామడ మండలం తోటిగూడ, లక్ష్మణచాందలలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన శిభిరాలను పరిశీలించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన వారికి నేత్ర పరీక్షలు నిర్వహించి, మందులు, కంటి అద్దాలు అందించేలా ప్రణాళికబద్ధంగా పకడ్భందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు నిర్వ హించు కునేలా చూడాలని, చెక్ లిస్టులను పరిశీలించారు. పాలనా ధికారి ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన జూమ్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి సంబంధిత ఫీల్డ్ అధికారులతో జూమ్ మీటింగ్ ఏర్పాటుచేసి మాట్లాడుతూ ఆయా కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమం వివరాలను, ఏర్పాట్లను అడిగి తెలుసుకుని సలహాలు చెప్పారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, ఆర్డీవో స్రవంతి, ఎంఆర్‌వోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకం

**ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



సమాజంలో మీడియా పాత్ర కీలకమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వార్త 2023 క్యాలెండర్‌ను పాత్రికేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలు వెలికితీస్తూ నిజాయితిగా,నిర్భయంగా వార్తలను ప్రరించే సామర్థ్యం ఉన్న పత్రిక వార్త దినపత్రిక అని అన్నారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని, వార్త పత్రిక మరితం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక సిర్పూర్ నియోజకవర్గ ఆర్‌సి రిపోర్టర్ షపి ఉల్లా బేగ్, కాగజ్‌నగర్ టౌన్ రిపోర్టర్ నూకల విరేశం, కాగజ్‌నగర్ రూరల్ రూరల్ రిపోర్టర్ జుమిడి రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాదయాత్ర

*బెజ్జూర్, ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో గల హనుమాన్ ఆలయం నుండి బుధవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో 18వ మహాపాదయాత్ర ప్రారంభమైంది. ఇట్టి పాదయాత్రను బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఎల్కపల్లి నుండి మహారాష్ట్రలోని ప్రశాంత్‌దాం చెప్రాడ వరకు కొనసాగింది. పాదయాత్రలో వెళ్తున్న భక్తులకు మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిబాపూలే విగ్రహం వద్ద జైన్ చారిటుబల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేష్, టీఆర్ఎస్ నాయకులు జావీద్ అలీఖాన్, అరటి పండ్లను పంపిణి చేశారు. ఈ పాదయాత్ర మండలంలోని కుకుడ, బారెగూడ, ముంజంపల్లి మీదుగా కొనసాగింది. పాదయాత్రలో వెళ్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఆయా గ్రామాల్లో గ్రామస్థులు తేనీరు, అల్పాహారాలను అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, మండల అధ్యక్షుడు జాబి దిగంబర్, పెద్ద ఎత్తున గ్రామస్థులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## కంటి వెలుగుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ రాంబాబు**

*ముధోల్, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అంధత్వ నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం గురువారం నుంచి ప్రారంభమవుతుందని, కంటి వెలుగు కార్యక్రమంకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. ముధోల్‌లోని శ్రీపశుపతినాథ్ శివాలయం మండపంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిభిరాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. కంటి వెలుగు శిభిరాన్ని ఎప్పటికప్పుడు తహసిల్దార్ శ్యాంసుందర్, ఎంపిడివో సురేష్‌బాబు, సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమీక్షిస్తారన్నారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. డిప్యూటి డిఎంఅండ్ హెచ్‌వో ఇద్రిస్ ఏర్పాట్లు పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 23 కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంపిడివో సురేష్‌బాబు తెలిపారు. కంటి వెలుగు శిభిరాలకు వచ్చే ప్రతీ ఒక్కరు తమవెంట ఆధార్‌కార్డు తీసుకుని రావాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికి ప్రతీ ఒక్కరు తమవంతుబాధ్యతగా సహకరించాలని అదనపు కలెక్టర్ ఆఅన్నారు. శిభిరానికి వచ్చేవారికి నిశితంగా పరీక్ష నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా ఆర్డీవో కె.రవికుమార్, వైద్యులు గడపాలే ఆకాష్, పంచాయతీ ఈవో పవన్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

*పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :*



పెంచికల్‌పేట్ మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలోని కంటి వెలుగు కార్యక్రమం సంబంధిత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు పాలనా ధికారి చాహత్ బాజ్ పాయి పలు విషయాలపై ఆరా తీశారు. ఆమె వెంట ఎంపీడీఓ గంగాసింగ్, ఎంపీఓ సతీష్, సర్పంచ్ మేకల కమల, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ సురేందర్, క్యాంపు సూపర్ వైజర్ ధర్మారావు, ఏఎన్ఎం భాగ్య, కొండపల్లి కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు ఆశలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోతెపల్లి గ్రామ పంచాయతీలో పర్యటించి గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను చూసి అభినందించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు పాఠాలు బోధించి విద్యార్థులతో ముచ్చటించారు. వీరి వెంట పొట్లపల్లి సర్పంచ్ దాసరి చంద్రమౌళి ఉన్నారు.

నిర్మల్ వార్త



## ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలో పార్టీలకతీతంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, టిడిపి, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి, ప్రజాహిత పాలనకు ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందజేసి పేదవారి గుండెల్లో చోటు సంపాదించుకున్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ చిలుక రమణ, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పూదరి నరహరి, కొరిపెల్లి భూషణ్‌రెడ్డి, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు సిరికొండ రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సిదిగు భీంరెడ్డి, రమేష్, పొలిశెట్టి శ్రీకాంత్, బైరి వెంకన్న, షేక్ మౌలానా, నర్సయ్య, రహమత్, సుకుమార్, మౌలానా, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గం ఎన్నిక

*జైనూర్,ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని జైనూర్ మండల కేంద్రంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల



అధ్యక్షుడిగా షేక్ ముఖీద్ అహ్మద్, ఉపాధ్యాక్షులుగా ఇంద్రు, ధనరాజ్, ప్రధాన కార్యదర్శిగా మెస్రం మక్కు, టౌన్ ప్రెసిడెంట్‌గా తుమ్రం కోటేష్, ఎస్టి సెల్ అధ్యక్షుడిగా ఆత్రం భుజంగ్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఇస్లాం, రైతు సెల్ అధ్యక్షుడిగా రఫియోద్దీన్, యువజన సెల్ అధ్యక్షుడిగా మండాడి లింగు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సూర్యవంశీ, విజయ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ జావీద్, అయ్యుబ్ ఖాన్, అహ్మద్‌ఖాన్, తౌఫిక్, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశం

*వాంకిడి,ప్రభాతవార్త :*

బెజ్జూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ రోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సురేందర్ గ్రామ పంచాయతీలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. జాబ్ కార్డుకు ఆధార్‌ను అనుసంధానించాలని లేకపోతే కూలీలకు డబ్బులు జమ కావని అలాగే ఉపాధిహామీ కూలీలను కూడా పెంచాలని కొత్త కూలీలను నమోదు చేయాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలోనూ క్రీడా ప్రాంగణాలను పూర్తిచేయాలని నర్సరీలలో పూర్తయిన బెడ్లకు, విత్తనాలు వేసిన వాటికి డబ్బులు చెల్లించాలని అన్నారు. ఫీల్డ్ అసిసెంట్లు తప్పనిసరిగా వారి వద్ద ఉన్న ఏడు రిజిస్టార్లను నవీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి, ఎంపీఈఓ రమేష్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు, ఎఫ్ఏలు, టీఏలు పాల్గొన్నారు.

### వరిలో యాజమాన్య
# పద్ధతులు పాటించాలి
### - మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ

కోనరావుపేట,ప్రభాతవార్త

వరి పంట సాగులో యాజమాన్యమ పద్ధతులు పాటించినప్పుడే అధికదిగుబడు సాధించగలరని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట్రావమ్మ సూచించారు.బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. యాసంగిలో వరి నాట్లు వేసిన 15 రోజుల తర్వాత సల్ఫైడ్ గాయం ప్రభావం క నిపిస్తుందన్నారు. దీని నివారణ కోసం రైతులు తమ కమతాల్లో చీమ పగుళ్ళ వచ్చేంత వరకు వారం నుంచి పది రోజుల వరకు పొలాన్ని ఆరబెట్టాలన్నారు. కమతాలను ఆరబెడుతూ నీటిని అందించడం వల్ల సల్ఫర్ డయాక్సైడ్ గాలిలో చేరిపోతుందన్నారు. రైతులు మొగిపురుగు, ఆకుముడత పురుగును గమనించినట్లైతే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలను ఒక ఎకరానికి 8 కిలోలు గాని లేదా కార్బోప్యూరాన్ 3 కిలోల గుళికలను ఎకరానికి 10 కిలోలు పొలంలో చల్లితే పురుగు ఉధృతి పూర్తిగా తొలగిపోతుందన్నారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే దగ్గరలో ఉన్న రైతు వేదికలో వ్యవసాయాధికారులను సంప్రదించాలని వెంకట్రావమ్మ కోరారు.

## తపాలాశాఖ పథకాల పై అవగహన

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో తపాలాశాఖ అధికారులు స్థానికులకు పథకాల పై అవగహన కల్పించారు.బుధవారం బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోస్ట్ ఆఫీసుల్లో ప్రజలకు అందించే సేవల పై అవగహన కల్పించడంతో పాటు, ప్రజలకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తపాలా శాఖ సేవలను ప్రజల ముగింట్లోకి వస్తున్నాయని, వాటి సేవలు విస్తృతంగా వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదిరే శ్రీనివాస్,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, తపాలాశాఖ అధికారకులు ఐపీఒ దయానంద్,ఎం.ఒ. భూమిరెడ్డి,బీపీఎం శ్రీకాంత్, రాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ హయాంలోనే
# అన్ని వర్గాలు సమగ్రాభివృద్ధి
### - జిల్లా అభిమాన సంఘం అధ్యక్షుడు ఉప్పు రాజు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ కొనసాగిన కాలంలోనే అన్ని వర్గాలు సమగ్రాభివృద్ధి సాధించాయని జిల్లా అభిమాన సంఘం అధ్యక్షుడు ఉప్పు రాజు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, బిసిలకు రిజర్వేషన్లు, నిరుపేదలకు రూపాయికి కిలో బియ్యం, జనతా వస్త్రాలు, ఇళ్లు, మహిళలకు ఆస్తిలో హక్కు వంటి విప్లవాత్మకమైన పథకాలను అమలు పరిచి తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని రెట్టింపు చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు, ఓదెల జడ్పిటిసి గంట రాములు, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ మాట్లాడారు. తదనంతరం ఎన్టిఆర్ స్మారక చిహ్నానికి భూమి పూజ చేశారు. అన్నదానం చేపట్టి, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సెలర్ భూతగడ్డ సంపత్, మండల సత్యనారాయణ రెడ్డి, మస్రత్, సిరవేణి స్వప్న, కోల కిషన్, బొంకూరి నర్సయ్య, దొడ్డుపల్లి జగదీష్, తూముల శ్రీనివాస్, రంగు శ్రీను, దేవరకొండ రాజు, కల్వల శంకర్ తదితరులున్నారు.

# పూసల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పూసల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని పూసల చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు పన్నీరు నరేంద్ర పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని ఉప్పల్ భగయతులో పూసల ఆత్మ గౌరవ భవన స్థలంలో పూసల చైతన్య వేదిక ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పన్నీరు నరేంద్ర మాట్లాడుతూ పూసల కులాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఎంబిసిలో చేర్చాలని అదేవిధంగా కేంద్రంలో ఓబీసీలో చేర్చుతూ సీడ్స్ పథకం అమలయ్యే విధంగా పూసల కులాన్ని కలపాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.అలాగే కుల సేవలో తాను తోడ్పాటు అందించడంతో పాటు కులంలోని యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని కావలసినవారు.పూసల



చైతన్య వేదికను సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పూసల చైతన్య వేదిక అధ్యక్షుడు పన్నీరు నాగేశ్వరరావు గౌరవ అధ్యక్షులు డా.పన్నీరు నరేంద్ర(ఎన్నారై) వ్యవస్థాప కులు గుంటుపల్లి నరేంధర్,గౌరవ సలహా దారులు డా.పన్నీరు రమేష్,గుంటుపల్లి కళావతి,ప్రధాన కార్యదర్శి తన్నీరు అమరేంధర్, కోశాధికారి గుంటుపల్లి శేఖర్,ఉపాధ్యాక్షులు కంచి శివశంకర్, చేని నాగరాజు, అవాల శ్రీధర్ ప్రచార కులు చేని శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొదిలా సాయిబాబా, శేని వెంక టేశం, తన్నీరు వెంకటేశం, వగిడి పెల్లి బాలయ్య, పన్నీరు సత్యం, ఆవుల రవి,నూతన గంటి పురుషోత్తం, నూతన గంటి రఘు, పొదిల వెంకటరమణ, బత్తుల శ్రీహరి, గుడ్ల సంపత్ ,రాజశేఖర్, పొదల రాజు, హరినాథ్ సంగ్ ప్రశాంత్, మద్దినేని అర్జున్ పగిడిపల్లి శ్రీనివాస్ సాయి, పసునూరి సారక్క,చెప్పల పద్మ,పట్టెం శంకర్, ఆవుల వెంకన్న,శ్రీనివాస్,వగ్గేమ్ ప్రేమ్, గుంటు పల్లి లక్ష్మీనారాయణ,మర్రి వెంకట్,బత్తుల సింహాద్రి, పొదిల శోభా మల్లేషం,తదితరులు పాల్గొ న్నారు. కళాకారుల కోనేటి సోమన్న,పొదిలి కదిరయ్య మల్లేషం అల రించారు.

## ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

డివిజన్ ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనిలో మొదటి బదిలీ ఉద్యోగులకు ఆరోగ్య అధికారిని పద్మ ఆరోగ్యం, అలవాట్లపై అవగాహన నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు, మధుమేహం, బిపి ఉన్న వారు టైం ప్రకారం భోజనం చేస్తూ, టైం ప్రకారం నిద్ర పోవాలని, ప్రతీ రోజూ టైం ప్రకారం మందులు వాడుతూ వ్యాయామం, యోగా చేయాలని, ఇక మద్యం, పొగాకు వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విధిగా మెడికల్ చెకప్ చేయించుకుంటూ, ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే వెంటనే సమీపంలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో గని మెనేజర్ రవి కిరణ్, ఎస్ఓ రాంకుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ కె.జలపతి, సీనియర్ అండర్ మెనేజర్ టి.అజయ్ కుమార్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, పిట్ సెక్రటరీ మల్లికార్జున్, ఉద్యోగులు తదితరులున్నారు.

## గిరిజన విద్యార్థులపై చిన్నచూపు

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రానికి కేవలం 5 కిలో మీటర్ల పరిధిలో గల లింబుగూడ గిరిజన పాఠశాలను, భీంగూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగిందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గిడిసెల కార్తిక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాంకిడి మండలం ఖిరిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల లింబుగూడ, భీంగూడ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించక స్కూల్‌కు దుమ్మా కొడుతుండడంతో విద్యార్థులు రోడ్ల మీద ఒంటరిగా వెంట తిరుగుతున్నారని అన్నారు. సంక్రాతి సెలవులు పూర్తయ్యాయి. బుధవారం పున: ప్రారంభం రోజే పాఠశాల ఉపాధ్యాయులు దుమ్మా కొట్టడం అంటే గిరిజనుల విద్యార్థులను దూరం చేసినట్లే అని అన్నారు. అదే విధంగా భీంగూడ మండల పరిషత్ పాఠశాలలో 12 గంటలు అవుతున్న అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు విధులకు రాలేదు. అంతే కాకుండా ఆ పాఠశాల పశువుల కొట్టం కంటే హీనంగా ఉండడం వలన అక్కడి విద్యార్థులు విద్యాభ్యాసానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి కానీ జిల్లా అధికారి కానీ సందర్శించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి విధులకు దుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని భీంగూడ, పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భీంరావు, ఆనంద్‌రావ్, పగ్గు, జలపతిరావ్‌లు పాల్గొన్నారు.

### కాగజ్‌నగర్‌లో ఘనంగా
# ఎన్టీఆర్ వర్ధంతి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు గుళ్లపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకా రామారావు (ఎన్టీఆర్) 27వ వర్ధంతిని నిర్వహించారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆనాడు పార్టీని స్థాపించి అట్టడుగు ప్రజానికానికి ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి అనేక సంస్కరణలు తెచ్చారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల్లో చిరస్మరణీయుడని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి పి.సురేష్‌కుమార్, జిల్లా నాయకులు తిరుపతిగౌడ్, దేవేందర్, మధూకర్, గులాబ్‌రావు, సంతోష్,మాజీ కౌన్సిలర్ గుళ్లపల్లి లావణ్య, సౌభ్యాగవతి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### తాటిచెట్టుపై నుంచి పడి
# గీత కార్మికునికి గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన ముంజాల లింగయ్య అనే గీత కార్మికుడు మంగళవారం సాయంత్రం తాటిచెట్టుపై నుంచి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తాటి చెట్టు ఎక్కేందుకు తాటి వనానికి వెళ్లిన లింగయ్య రాత్రి వరకు ఎంతకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యి తాటి వనం వెతికారు. ఈ క్రమంలో తాటి చెట్టు కింద పడి తీవ్ర గాయాల పాలై స్పృహ కోల్పోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించచి ప్రాథమిక చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన లింగయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి శ్రేణులు

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):



భూదాన్ పోచంపల్లిలో బుధవారం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని టిడిపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల నరసింహ, భారత భూషణ్, సురకంటి లక్ష్మారెడ్డి, పున్న గణేష్, కుక్కలి మహేష్, భారత ఆంజనేయులు, చిలువేరు శంకర్, గోవర్ధన్, మల్లేష్, గంజి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరు పిఏసిఎస్ డైరెక్టర్ల రాజీనామా

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చెందిన ఐదుగురు డైరెక్టర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి ఆ పత్రాన్ని జిల్లా సహకార అధికారులకు అందించారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన డైరెక్టర్లు వైస్ చైర్మన్ వాటితో మల్లారెడ్డి, డైరెక్టర్లు బొబ్బల బాలకృష్ణారెడ్డి, ఉడతల జంగయ్య, పార్టీ బుచ్చిరెడ్డి, గట్టు రాంరెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. జూలూరు పిఏసిఎస్‌లో గత ఆరు నెలల క్రితం చైర్మన్, సీఈఓల చేస్తున్న అవినీతిపై అధికారులకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి, అవినీతి చేవారని నివేదిక వచ్చాక కూడా వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు అన్నారు. ఇప్పటికే చాలాసార్లుగా సహకార అధికారులు, జిల్లా కలెక్టర్‌కు, మండల ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తూ మూకుమ్మడిగా రాజీనామా చేసామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, జనవరి 18 (ప్రభాతవార్త)

మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బైకాని మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటం సత్తయ్య, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పావయచ్చ, రఘుమారెడ్డి, గోలి గణేష్, దేశబోయిన భిక్షమయ్య, ఏనుగు పద్మారెడ్డి, గోలి మహేష్, దేశబోయిన మల్లేష్, అంశాల సత్యనారాయణ, మల్లారెడ్డి,



యాదయ్య,చిర్రగోని శ్రీశైలం, ఆరూరి శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతి

చిగురుమామిడి, (ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామా రావు వర్ధంతి సందర్భంగా చిగురు మామిడి మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, అభి మానులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన పార్టీ మండల అధ్యక్షుడు గందె సంతోష్ మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహా నటుడు ఎన్టీఆర్ అని, ప్రజామోద పరిపాలన చేసిన ముఖ్యమంత్రిగా ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ పారుఖ్, బీసీసెల్ తాళ్ళపెల్లి కుమార్, నాయకులు రవి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారుడు మల్లేష్‌కు అనిల్‌కుమార్ రెడ్డి ఘన నివాళి

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు కందుకూరి మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బుధవారం ఆయన మృతదేహానికి కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కళాకారులు పాత్ర ఎంతో గొప్పదని, కందుకూరి మల్లేష్ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఎంతోమందికి స్ఫూర్తి నింపి ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారు. ఎందరో వ్యక్తుల జీవితాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్న నేడు వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సదుపాయాలు అందకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఎంతోమంది పేదల ప్రాణాలు ఈ పథకం భరోసాగా నిలిచేదని, నేడు అలాంటి పథకాలు లేకపోవడంతో పేదవాడికి ఆపదవస్తే తీవ్రమైన ఇబ్బందులతోపాటు మరణమే దిక్కు అవుతుందని ఆయన అన్నారు. మల్లేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని రూ.10లక్షలు అగ్రిగేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేష్‌యాదవ్, గునిగంటి రమేష్‌గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షలు మర్రి నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్, మండల నాయకులు ట్రింకుల్‌కార్ వెంకటేష్, గౌస్ కొండ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిట జంగారెడ్డి, కాసుల నరసింహ, మనకుంట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ అంటే వ్యక్తి కాదు వ్యవస్థ

చిట్యాల రూరల్, జనవరి 18 (ప్రభాతవార్త)

ఎన్‌టిఆర్ అంటే ఒక వ్యక్తిత కాదని ఆయన ఒక వ్యవస్థ అని, సాధారణ రైతు కుటుంబంలో జన్మించి తెలుగు జాతికే గుర్తింపు తెచ్చిన మహనీయుడు అని టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సీమ లింగయ్య, సుంకెనపల్లి భాద్యులు బాతరాజు మల్లేష్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు, మహానుభావుడు అని, బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింపజేసిన యుగపురుషుడు అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిషె శ్రీనివాస్, నమ్ముల క్రాంతి, అచ్చిన సాయిలు, జెట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్స్ అందజేసిన దేవాపూర్ ఎస్సై విజేందర్

బెల్లంపల్లి, (ప్రభాతవార్త)

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోనాపూర్ గ్రామ యువతకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కమ్యూనిటి పోలీసింగ్ భాగంగా బుధవారం రోజున దేవాపూర్ ఎస్సై విజేందర్ క్రికెట్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై విజేందర్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, మీ భద్రత మా బాధ్యతని అన్నారు. యువత చెడు మార్గాలలో నడవకుండా, క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, భవిష్యత్తులో క్రీడలతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలకు అవకాశం ఉంటుందన్నారు. చిన్నప్పటి నుండి క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండాలని, దీంతో ఆరోగ్యంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని అన్నారు. యువతకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని, యువతను ప్రోత్సహించడంలో పోలీసులు ముందుంటారని అన్నారు. యువత గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, జనవరి 18 (ప్రభాతవార్త)



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన అవిశెట్టి రజిత తండ్రి ముత్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అదే గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఆమెతో పాటు 2007-08 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్వస్తిక్ యూత్ పేరున వారంతా కలిసి సేకరించిన రూ. 10 వేలను ఆమెకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వస్తిక్ యూత్ సభ్యులు అంతటి నరేందర్, పోల సైదిరెడ్డి, కోరబోయిన వేణు, అంతటి వెంకన్న, మట్టిపల్లి నాగరాజు, అవిశెట్టి మల్లేష్, మేడి రమేష్, మర్రి కిరణ్, సాగర్ల శేఖర్, చెరుకు శంకర్, సుంకరి జ్యోతి, లలిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

చిట్యాల రూరల్, జనవరి 18 (ప్రభాతవార్త)

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహపడవద్దని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం



అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం సహకారంతో నిర్వహించిన అండర్ - 17 గ్రామ స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి. విజేతకు మొదటి బహుమతిగా రూ. 2 వేలు, రెండవ బహుమతిగా వెయ్యి రూపాయల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సుగుణమ్మ, నీలకంఠం నరేష్, తోటకూరి బాలమల్లు, తెలుసూరి సైదులు, చిలుకల ఇద్దయ్య, శిరస్సు వెంకన్న, నర్సింహ, కాటం గణేష్, గుండెబోయిన నర్సింహ, చిలకల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లాలోని ఎలిగేడు,జూలపల్లి మండలాలలో పర్యటించి కంటి వెలుగు క్యాంపు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** జిల్లాలో కంటి వెలుగు క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఎలిగేడు, జూలపల్లి మండలాలలో పలు గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ కంటి వెలుగు క్యాంపులలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ రేపటి నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు శిబిరాల సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కంటి వెలుగు శిబిరాల నిర్వహణ సమయంలో ప్రజలు ఒకేసారి రాకుండా ఉదయం కొంతమంది మధ్యాహ్నం మరికొంతమంది వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జూలపల్లి మండలం కేంద్రంలో పంచాయతీ భవనం వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ పరిశీలించి గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా ప్రజలను క్యాంపు వద్దకు తీసుకువచ్చేందుకు ప్రణాళిక తయారు చేయాలని,ప్రజలకు 24 గంటల ముందుగానే ఆహ్వాన పత్రికలు అందించాలని కలెక్టర్ సూచఇంచారు. కంటి వెలుగు వైద్య బృందాలు నైట్ హాల్ట చేసేందుకు అవసరమైన



ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండలంలోని కొత్తరు గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల,మేడారం,దొంగతుర్తి గ్రామాలలో రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి,ఎంప్లాయ్ మెంట్ అధికారి తిరుపతిరావు, డిఆర్డిఓ శ్రీధర్, జూలపల్లి ఎంపీడీవో వేణుగోపాల్‌రావు,ఎలిగేడు ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ప్రజాప్రతినిధిలు, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సిఎంకు స్వాగతం పలికిన ఆమ్ ఆద్మీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు మంగళవారం సాయంత్రం చేరుకున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణలో ఉన్న రాజకీయ పరిస్థితులపై పార్టీ నాయకులతో కలిసి ఆయనకు మాలెం మధు వివరించారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో జనవరి 19 నుంచి జరిగే కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కోరారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం సమీకృత కలెక్టరేట్‌లోని వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కంటి వెగులు కింద అవసరమైన ప్రతీ ఒక్కరికి వారి గ్రామాలలో, మున్సిపల్ వార్డులో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ల అద్దాలను, మందులను ఉచితంగా అందిస్తామని అన్నారు. జిల్లాలో మొత్తం 387 కంటి వెలుగు శిబిరాలను వచ్చే వంద పని దినాలలో నిర్వహిస్తామని, దీని కోసం 34 వైద్య బృందాలను, అదనంగా 2 బఫర్ బృందాలను సిద్ధం చేశామని, వీరికి అవసరమైన వాహనాలు, సామగ్రి అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 33,372 రీడింగ్ కళ్లద్దాలు వచ్చాయని, అవసరమైన మేర బృందాలకు అందించామని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వెంటనే అవసరమైన వారికి రీడింగ్ కళ్లద్దాలు అందిస్తామని, ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల కోసం వివరాలు యాప్‌లో నమోదు చేసి బార్ కోడ్ ద్వారా పకడ్బందీగా 15 రోజులలోపు అందిస్తామని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని, వారి గ్రామాలలో ఏర్పాటు చేసే కంటి వెలుగు శిబిరాలకు ప్రణాళిక ప్రకారం స్థానిక అధికారులకు సహకరిస్తూ హాజరై చికిత్స తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టిసారించాలి

మొదటి పేజీ తరువాయి...




బుధవారం చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వైద్యారోగ్యశాఖ పథకాల అమలు తీరుపై అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఎలాంటి అనారోగ్యం కలిగిన సంబంధిత ఆశా, ఏఎన్ఎంలు వెంటనే స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. గర్భిణీలు రక్తహీనత సమస్యను ఆదిలోనే గుర్తించి డెలివరీ అయ్యే సమయానికి సుఖప్రసవం అయ్యే విధంగా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో పాటు మెడికల్ ఆఫీసర్ పకడ్బందీగా బర్త్ ప్లాన్ చేయాలని సూచించారు. క్షయ వ్యాధి ఉన్న వారిని గుర్తించి వారికి వెంటనే తగిన మెడిసిన్ అందించాలని, వ్యాధి నివారణపై సమీక్షిస్తూ రోగులకు పౌష్టికాహారానికి ప్రతినెలా ఇచ్చే 500 రూపాయల ఆర్థిక సహాయం క్షయ బాధితులకు అందేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. గురువారం నుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వైద్యారోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్‌వో రజిత, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, డిడిఎం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన

# తిప్పన్నపేట రైతులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాస్టర్ ప్లాన్ నుండి తమ భూములను తొలగించాలని,తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ తిప్పన్నపేట గ్రామస్థులు బుధవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఇందిరాభవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల భూములు మాస్టర్‌ప్లాన్‌లో పోకుండా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.



# గొల్లపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

**- జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది రాజవ్వ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెవులమద్ది గంగాధర్,తడగొండ విజయ్, చిర్ర దిలీప్, కొమురయ్య, ఎమ్మార్పిఎస్ నాయకులు శ్రీనివాస్, చెవులమద్ది రమేష్, మహేంధర్, బాలయ్య, రాజేష్, హరీష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డుపై చీకట్లో నరకం చూస్తున్న వాహనదారులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కొత్తపల్లి నుండి హుస్నాబాద్‌కు వెళ్ళే ప్రధాన రహదారిపై పడిన ప్రమాదకర గుంతలతో ప్రయాణీకులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక పోవడం వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఫలితంగా ఆస్పత్రి పాలు కావాల్సి వస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సుందరగిరి దాటిన తరువాత కొండాపూర్ స్టేజీకు ముందు నుండి మిల్లు వరకు ఎక్కువగా గుంతలు ఉన్నాయని వాటి వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. ఇట్టి గుంతలను ఏదో తూతూ మంత్రంగా ప్యాచ్ వర్కులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. గుంతలను ప్యాచ్ వర్కులతో తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా గుంతలు పడకుండా బాగుచేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను మండల ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డుపై వందల టన్నుల బరువులతో వెళుతున్న ఓవర్ లోడ్ బండ రాళ్ళ లారీల వల్ల కూడా రోడ్డు ధ్వంసం అవుతుంది.



## కంటి వెలుగు క్యాంపులను

# పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

కంటి వెలుగు శిబిరాల నిర్వహణ సమయంలో ప్రజలు ఒకేసారి రాకుండా ఉదయం కొంత మంది, మధ్యాహ ్నం కొంత మంది వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కంటి వెలుగు వైద్య బృందాలు నైట్ హాల్ట్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల, మేడారం, దొంగతుర్తి గ్రామాలలో రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి, ఎంప్లాయ్‌మెంట్ అధికారి తిరుపతి రావు, డిఆర్డిఓ శ్రీధర్, ధర్మారం ఎంపిడిఓ కె.రమేష్, జూలపల్లి ఎంపిడివో వేణు గోపాల్ రావు, ఎలిగేడు ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి, ప్రజాప్రతినిధులు, సంబంధించిన అధికారులు, తదితరులున్నారు.